05.01_Thur-Tharanam 1-8.qxd 1/4/2024 7:20 PM Page 1



కె.వి.ఎస్.ఎమ్. రఘునాథ్
ఆశీస్సులతో

www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శుక్రవారం జనవరి 05,2024**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం - హేమంత ఋతువుమార్గశిర మాసం - బహళ పక్షంతిథి:నవమి రా7.49 వరకువారం:శుక్రవారం (భృగువాసరే)నక్షత్రం:చిత్ర సా4.45 వరకు యోగం:సుకర్మ తె4.23 వరకు కరణం:తైతుల ఉ6.43 వరక తదుపరి గరజి రా7.49 వరకువర్జ్యం:రా10.43 - 12.25దుర్ముహూర్తము:ఉ8.47 - 9.31 మ12.27 - 1.11అమృతకాలం:ఉ9.49 - 11.33రాహుకాలం:ఉ10.30 - 12.00 యమగండ/కేతుకాలం:మ3.00 - 4.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 108 వైఎస్ఆర్/కడప శుక్రవారం 05 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 108 YSR/KADAPA Friday 05 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# లక్షదీవుల్లో మోదీ 'స్నార్కెలింగ్' సాహసం..

దిల్లీ: జనవరి 04 (తరణం బ్యూరో)లక్షద్వీప్ లో ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రకృతి అందాలను ఆయన ఆస్వాదించారు. సముద్రం ఒడ్డున కూర్చుని కొంతసేపు సేద తీరారు.అంతేకాదు.. సముద్రంలో స్నార్కెలింగ్ (సాహసంతో కూడిన స్విమ్మింగ్) కూడా చేశారు. సముద్ర గర్భంలోని పగడపు దిబ్బలు, జీవరాశులను ప్రత్యక్షంగా వీక్షించారు.ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. "లక్షదీవుల సౌందర్యం, అక్కడి ప్రజల మమకారం చూసి నేనింకా సంభ్రమాశ్చర్యంలోనే ఉన్నా. ప్రకృతి అందాలు, ప్రశాంతమైన వాతావరణంతో ఈ దీవులు మనల్ని మంత్రముగ్ధులను చేస్తున్నాయి. 140కోట్ల మంది భారతీయుల సంక్షేమం కోసం నేను మరింత కష్టపడి ఎలా పనిచేయాలో ఈ వాతావరణం నాకు నేర్పింది. సాహసాలు చేయాలనుకునేవారు.. మీ లిస్ట్‌లో లక్షద్వీప్‌ను కూడా చేర్చుకోండి" అని మోదీ రాసుకొచ్చారు.లక్షద్వీప్‌లో తాను స్నార్కెలింగ్ కూడా ప్రయత్నించినట్లు మోదీ తెలుపుతూ ఆ చిత్రాలను కూడా షేర్ చేశారు. పగడపు దీవులు, చేపల ఫొటోలను పంచుకున్నారు. 'ఇది ఎంతో అద్భుతమైన అనుభవం' అని పేర్కొన్నారు. స్నార్కెలింగ్ అనేది సముద్రంలో చేసే ఓ తరహా డైవింగ్ లాంటిది. స్నార్కెల్ అనే ట్యూబ్, డైవింగ్ మాస్క్‌ను ముఖానికి ధరించి



సముద్రం లోపల ఈత కొడుతారు. ఈ స్నార్కెలింగ్‌తో సముద్ర గర్భంలో పర్యావరణాన్ని, జీవరాశులను అన్వేషించొచ్చు

# రామాలయంతో సహా పేల్చేస్తామంటూ సీఎం యోగికి బెదిరింపులు



లఖ్‌నవూ: జనవరి 04 (తరణం బ్యూరో)అయోధ్యలో నిర్మించిన రామ మందిరంతో సహా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను పేల్చివేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి.మరికొన్ని రోజుల్లో రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ జరగనున్న వేళ ఇవి కలకలం రేపుతున్నాయి.ఈ కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నిందితులిద్దరూ పేలుళ్లకు పాల్పడతామని సోషల్‌మీడియా వేదికగా పోస్టు పెట్టారు. సీఎంతో పాటు ఎస్‌టీఎఫ్ చీఫ్ అమితాబ్ యశ్‌ను కూడా హత్య చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోస్టు ఆధారంగా నిందితులకు సంబంధించిన మెయిల్ అడ్రస్‌లను కనుగొన్నారు. గొంతు తగ్గించండి.. కోర్టును బెదిరించాలనుకుంటున్నారా? వీటిపై సాంకేతిక విశ్లేషణ అనంతరం నిందితులను ఓం ప్రకాశ్, తాహర్ సింగ్‌లుగా గుర్తించారు. వెంటనే పోలీసులు వారిని అరెస్టు చేశారు. గోండాకు చెందిన వీరిద్దరూ పారామెడికల్ ఇనిస్టిట్యూట్‌లో పని చేస్తున్నారని తెలిపారు. తాహర్ సింగ్ మెయిల్స్‌ను సృష్టించగా.. ప్రకాశ్ బెదిరింపులకు పాల్పడినట్టు తెలుస్తోంది.

# మీ ఇంట్లో మీరు చిచ్చుపెట్టుకుని మమ్మల్ని విమర్శిస్తారా

**జగనన్న వదిలిన బాణం ఇప్పుడు రివర్స్**

**తిరుగుతోందిఇతరులపై బురదజల్లే రాజకీయాలు మానుకోవాలి**

**సీఎం జగన్‌పై తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజం**

అమరావతి: 'జనవరి 04 (తరణం బ్యూరో)మీ ఇంట్లో మీరు చిచ్చుపెట్టుకుని మాపై పడతారేంటి?అది మీ కుటుంబ వ్యవహారం. మాకేం సంబంధం? మీ తల్లి, మీ చెల్లి.. మీరు చూసుకోవాలి. ఏదో ఒకలా వేరేవాళ్లపై బురద చల్లడం రాజకీయం కాదు' అని సీఎం జగన్‌పై తెదేపా అధినేత చంద్రబాబు మండిపడ్డారు. 'మీ ఇంట్లో మేం చిచ్చు పెట్టడం ఏంటి? జగనన్న వదిలిన బాణాన్ని షర్మిల రాష్ట్రమంతా తిరిగారు. ఇప్పుడు రివర్స్‌లో తిరుగుతున్నారు' అని ఆయన వ్యాఖ్యానించారు. మంగళగిరిలో బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సర్పంచుల సదస్సులో చంద్రబాబు ప్రసంగించారు. 'జగన్ కుటుంబ వ్యవహారాలు మాట్లాడేవాడిని కాను. పింఛను పెంచామన్న కార్యక్రమంలో రాజకీయ పార్టీలను ముఖ్యమంత్రి విమర్శించడంతో నేను మాట్లాడాల్సి వస్తోంది. రూ.3వేల పింఛను ఇచ్చానని జగన్ అంటున్నారు. రూ.200 పింఛనును రూ.వెయ్యి చేస్తానని ఏప్రిల్‌లో చెప్పి రెండు నెలల్లో పెంచాం. తర్వాత దాన్ని రూ.2వేలు చేశాను. ఎన్నికల్లో రూ.3వేలు ఇస్తామని చెప్పాను. జగన్ కూడా రూ.3వేలు అన్నారు. ఎన్నికలయ్యాక ఏడాదికి రూ.250 చొప్పున పెంచుతూ... ఇప్పటికి రూ.3వేలు చేశారు. మీరు చెప్పిందేంటి.. చేసిందేంటి? సమాధానం చెప్పాలని జగన్‌ను డిమాండు చేస్తున్నా' అని చంద్రబాబు అన్నారు.అమరావతి ఇక్కడే

ఉంటుంది... జగనే ఎక్కడికో వెళ్తారు'అమరావతిలో ఒక్క పైసా ఖర్చు పెట్టక్కర్లేదు. అమరావతే రాజధానని ముందు అన్నారు. ఇక్కడే ఇల్లు కట్టుకున్నామని చెప్పి, తర్వాత మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి విశాఖకు వెళ్లిపోతున్నానంటూ



ప్రజలను జగన్ మోసం చేశారు. వెళ్లిపోతానంటే నీకెక్కడ అధికారం ఉందని కోర్టులు స్పష్టంగా చెప్పాయి. సుప్రీంకోర్టు కూడా ఏప్రిల్ తర్వాత చూసుకోవాలని చెప్పింది. ఏప్రిల్ నాటికి జగన్ మాజీ ముఖ్యమంత్రి. ఎక్కడికి వెళ్తారో తెలియదు. అమరావతి ఇక్కడే ఉంటుంది. ఒక వ్యక్తి చర్యలతో ఆంధ్రప్రదేశ్ ఎంత నష్టపోయిందో ప్రజలు తెలుసుకోవాలి' అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.పోలవరంపై పడిన శ్రమ బూడిదలో పోసిన పన్నీరైంది'పోలవరం ఏమైంది? డయాఫ్రం వాల్ కొట్టుకుపోయింది. మళ్లీ కట్టాలంటే

ఎన్నేళ్లు పడుతుంది? రెండేళ్లు రాత్రింబవళ్లు కష్టపడి.. రెండు సీజన్లలో పూర్తి చేస్తే

వీళ్లు గుత్తేదారును, ఇంజినీర్లను మార్చేశారు. గోదావరిలో ఒక సీజన్‌లో వరదొచ్చి డయాఫ్రం వాల్ దెబ్బతింది. ఈ విషయం చెప్పడానికి మూడేళ్లు పట్టింది. కాఫర్ డ్యాంలు పోయాయి. గైడ్‌బండ్ పోయి ఇప్పుడు మొదటికొచ్చింది. పోలవరంపై పడిన కష్టం బూడిదలో పోసిన పన్నీరైంది' అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు

# పొగమంచు ఎఫెక్ట్: స్కూల్స్ బంద్, విమానాలు ఆలస్యం

ఢిల్లీ: జనవరి 04 (తరణం బ్యూరో)ఉత్తరాదిన పొగమంచు తీవ్ర ప్రభావం చూపుతోంది. భారీగా కురుస్తున్న పొగమంచు కారణంగా విమానాలు, రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. పొగమంచు కారణంగా పలు చోట్ల విద్యాసంస్థలను సెలవు కూడా ప్రకటించారు.ఇక, వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇక, ఐఎండీ అంచనాల ప్రకారం.. మరో రెండు రోజులు కూడా ఈ చలి ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉంది. ఉత్తరాదితోపాటు తూర్పు భారతదేశంలో కూడా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అధికారులు తెలిపారు. రానున్న రెండు, మూడు రోజుల్లో 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ఇక మధ్య భారతంలో చలి తీవ్రత రాబోయే మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది.వివరాల ప్రకారం.. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, చండీగఢ్, రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్, త్రిపుర, జమ్మూ ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు అలుముకుంది. గురువారం తెల్లవారుజాము నుంచే దట్టమైన పొగమంచు కమ్ముకుంది. ఉదయం ఏడు గంటలు దాటినా రోడ్డు కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు, పొగమంచు ప్రభావం అటు విమానాలు, రైళ్ల రాకపోకలపై కూడా పడుతుండటంతో పలు సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. పొగమంచు కారణంగా ఢిల్లీలో పలు విమానాలు



ఆలస్యంగా ప్రయాణించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇదిలా ఉండగా, దక్షిణ భారతంలో పలుచోట్ల మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో శీతల గాలుల కారణంగా చలి తీవ్రత పెరిగింది.

# భారాస అధినేత కేసీఆర్‌కు సీఎం జగన్ పరామర్శ



హైదరాబాద్: జనవరి 04 (తరణం బ్యూరో)భారాస అధినేత కేసీఆర్ ను ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరామర్శించారు. గురువారం ఉదయం తాడేపల్లి నుంచి బయలుదేరిన జగన్..11:30 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం బంజారాహిల్స్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి జగన్ వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత నెలలో కేసీఆర్ ప్రమాదవశాత్తు జారిపడడంతో ఎడమ తుంటికి వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

# ఏపీ జిల్లాలకు పలు జాతీయ అవార్డులు



అమరావతి: జనవరి 04 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం పలు అవార్డులు ప్రకటించింది. వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్ అమలులో ఏపీకి జాతీయ అవార్డులు దక్కాయి.వ్యవసాయ ఉత్పత్తుల కేటగిరీలో అల్లూరి జిల్లాకు జాతీయ అవార్డు లభించింది. కాఫీ సాగుతో అల్లూరి సీతారామరాజు జిల్లా ఉత్తమ జిల్లాగా నిలిచింది. వ్యవసాయేతర ఉత్పత్తుల సాగులో దేశంలోనే ఉత్తమ జిల్లాకు కాకినాడకు జాతీయ అవార్డు దక్కింది. అన్నమయ్య, గుంటూరు జిల్లాలు స్పెషల్ మెన్షన్ అవార్డులకు ఎంపికయ్యాయి.

# తెలంగాణలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల




హైదరాబాద్: జనవరి 04 (తరణం బ్యూరో) తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు.దీంతో వారిద్దరూ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఈ రెండు స్థానాలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను గురువారం కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది.జనవరి 11న నోటిఫికేషన్‌నామినేషన్ల దాఖలుకు చివరితేదీ జనవరి 18నామినేషన్ల పరిశీలన జనవరి 19నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ జనవరి 22ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్, కౌంటింగ్ జనవరి 29

05.01_Thur-Tharanam 1-8.qxd 1/4/2024 7:20 PM Page 2



# కౌన్సిలర్ కు పు త్తా పరామర్శ



కమలాపురం, జనవరి, 4(తరణం విలేఖరి) కమలాపురం పట్టణంలోని 12 వార్డ్ కౌన్సిలర్ బాబుల్ గారికి అనారోగ్యం కారణంగా ఇటీవల ఆస్పత్రిలో చేరి,ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న 12వ వార్డు కౌన్సిల్ బాబుల్ ను. పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు కమలాపురం ఇన్ ఛార్జ్ పుత్తా నర్సింహా రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. మీకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఖాదర్ బాషా, మండల తెలుగుదేశం పార్టీ నాయకుల పాల్గొన్నారు

# అయోధ్య శ్రీ రాముని స్వర్శిత అక్షింతలు ఊరేగింపు

(అనకాపల్లి.జనవరి04, తరణం ప్రతినిధి)అయోధ్య నుంచి వచ్చిన శ్రీ రామ స్వర్శిత అక్షింతలు స్థానిక గవరపాలెం చిన రామ స్వామి దేవాలయంనకు చేర్చిన నాటి నుండి ఈరోజు వరకు ఉదయం సాయంత్రం మంత్రోచ్చారణతో పూజ జరిపిస్తూ శ్రీరామ్,జై రామ్,జై జై రామ్ అనే మంత్రాన్ని108 సార్లు జపిస్తూ గురువారం అక్షింతలను వృద్ధిచేసి స్థానిక గవరపాలెం దాసరగెడ్డ రోడ్డు లో గల శ్రీ బాల గౌరీ పరిమేశ్వరుల దేవాలయం కమిటీ సభ్యులు,మహిళా భక్తులు,వీధి పెద్దలు పిల్లలు హనుమాన్ జండాలతో కలశాలను ఊరేగించటం జరిగింది.ప్రతి ఇంటి కి విషయాన్ని తెలిపి,ఊరేగింపు అనంతరం అక్షింతలు, రామమందిరం ఫోటో,కరపత్రం అందించడం జరిగింది,అలాగే ప్రతీ ఇంటి దగ్గర కూడా జనవరి 22 వ తేదీ వరకూ ఉదయం సాయంత్రం కూడా పూజ చేసి రామనామం చెప్పాలని,22,వ తేదీన ఆ అక్షింతలు ను ప్రతి ఒక్కరూ తలపై వేసుకోవాలి.రామాలయంలో భజనలు చేసి ఎల్ ఇ డి స్క్రీన్ పై అయోధ్య రాముని ప్రాణప్రతిష్ట వీక్షంచాలి.సాయంత్రం ప్రతీ ఇంటి దగ్గర 5 దీపాలు వెలిగించాలని ధర్మరక్షా సమితి సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,అయోధ్య కమిటీ,విశ్వ హిందూ పరిషత్, రామాలయం కమిటీ,ఆర్ ఎస్ ఎస్ సభ్యులు బాలాజీ,కర్రి నాయుడు,యల్లపు సన్యాసి నాయుడు,జానకి రామ్,సూరిశెట్టి దేవి



మహాలక్ష్మి నాయుడు,భీమరశెట్టి నరేష్, మహిళా భక్తులు సూరిశెట్టి కుమారీ,పద్మ,యల్లపు ఇందిర, సూర్య కాంత, బీమరశెట్టి పుస్పా,నూక రత్నం,శరగడం కనక లక్ష్మీ,జ్యోతి,సంతోషి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ భూకంపమృతులకు నివాళి

### -ఫాదర్ గుడిమే దేవ సహాయం.

కడప, చిన్న చౌక్, జనవరి-04-(తరణం విలేఖరి)-దేవునిఆయుధం పకృతినుండి అనేకమైన పెనుహెచ్చరికలను జారీచేస్తున్నాయని మనుషులందరూ సత్ప్రవర్తనకలిగి దేవునికి విదేయించి ఆయనమార్గంలో నడుచుకోవాలని ప్రొఫెసర్ సెయింట్ జాన్ రీజనల్ సెమినరీ డైరెక్టర్ (హైదరాబాద్) గురువులు రెవ సగినాల పాల్ ప్రకాష్ తెలిపారు.మాసాపేట విచారణ సెయింట్ జాన్ చర్చి గురువులు రెవ ఫాదర్ గుడిమే దేవసహాయం ఆధ్వర్యంలో జపాన్ భూకంపమృతుల ఆత్మ శాంతికొరకు చర్చినందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాల్ ప్రకాష్ మాట్లాడుతూఅభివృద్ధిరంగంలో ప్రపంచమంతా పోటీపడి ఎన్నెన్నో కొత్తకొత్తవి కనుగొంటున్నారని, మానవ మేధస్సుకు అటువంటి ఆలోచన కలిగించిన దేవునిమాత్రం మర్చిపోతున్నారని ఆయన చింతించారు. దేవుడు ముందుగా సూచించినట్లు ఆయన రెండవరాకడ ఆసన్నమైనదని ప్రతిఒక్కరూ పశ్చాతాప హృదయంతో మారుమనస్సుకలిగి జీవించాలని తెలిపారు.ప్రపంచ ప్రజలందరూ పకృతిలోవస్తున్న మార్పులను గమనిస్తూ, దేవునికి విదేయించి జీవించాలని, జపాన్ భూకంప బాధితులకు ఇతరదేశాల, స్వచ్ఛంద సేవ



సంస్థల సహాయం అవసరం ఎంతైనాఉన్నదని ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయం అందించాలని వారికోసం ప్రార్థనలు చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో ఫాదర్ పాల బాలస్వామి, విచారణ విశ్వాసులు పాల్గొన్నారు.

# తరణం పేపర్ వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ.

### -తరణం పేపర్ సిబ్బంది సేవలు అభినందనీయం.
### -జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి.





కడప జనవరి 04( తరణం విలేకరి)గురువారం నాడు స్థానిక జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో తరణం పేపర్ వార్షిక క్యాలెండర్ ను జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డిఆవిష్కరించారు ఈ సందర్భంగా డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తరణం పేపర్ అధికారులకు , సమాజానికి ఒక వారధిగా పనిచేస్తుందని న్యాయానికి, ధర్మానికి ప్రత్యేకగా నిలుస్తూ ఉన్నది ఉన్నట్లుగా నిర్భయంగా వార్తలు రాస్తూ ఆదర్శవంతమైన పేపర్ గా నిలవడంలో తరణం పేపర్ సిబ్బంది సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు. అదే విధంగా రానున్న కాలంలో మంచి పేరు ప్రఖ్యాతలతో ఉన్నత స్థానం చేరుకోవాలని మరింత గుర్తింపు పొందాలని నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తరణం పేపర్ ఎడిటర్ నీలం ఆంజనేయ రెడ్డి, బ్యూరో ఇంచార్జ్ ప్రసాద్ రావు బ్యూరో ఆదినారాయణ , సీనియర్ పాత్రికేయులు మల్లికార్జున రావు , శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలది గొంతెమ్మ కోరిక కాదు.

### జగన్ మోహన్ రెడ్డి ఇచ్చి మరచిన హామీనే - కామనూరు శ్రీనివాసులరెడ్డి



కమలాపురం, జనవరి 4 (తరణం విలేఖరి)అంగనవాడీల డిమాండ్లు గొంతెమ్మ కోరికలు కాదని .జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చి మరచిన హామీయేనని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనురు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు స్థానిక కమలాపురం ఇ సి డి ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలోవద్ద 24 రోజు చేరిన అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అంగన్వాడీలు రెండున్నర ఏళ్లుగా తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇస్తూ వచ్చారని ఏడాదికాలంగా వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తూ రెండు నెలల క్రితం సమ్మె నోటీస్ ఇచ్చి 24 రోజులు క్రితం సమ్మె ప్రారంభించారు సమ్మె ప్రారంభం కాగానే మంత్రివర్గ ఉప సంఘం దర్చలకు పిలిచి జీతాలు పెంపుదలకు నిర్ణయం చేసేందుకు వారం రోజులు గడువు కావాలని కోరింది. 10 రోజులు తర్వాత మళ్లీ చర్చలకు పిలిచి ముఖ్యమంత్రితో మాట్లాడ్ నిర్ణయం తీసుకునెందుకు 15 రోజులు సమయం కావాలని కోరారు. అంటే నిరవధిక సమ్మె చేస్తున్న లక్షా 10 వేల మంది సమస్యలపై చర్చ చేసేందుకు మంత్రులకు అపాయింట్మెంట్ ఇచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం లేదా? లేక ముఖ్యమంత్రిని కలిసేందుకు మంత్రులకే సమయం లేదా అని ప్రశ్నించారు తెలంగాణవారి కంటే ఏపీలో అంగన్వాడీ వర్కర్స్ కు ఎక్కువ జీతాలు పెంచుతామని ఇచ్చిన మాటను ఈరోజు నిలబెట్టుకోలేక పోవడమే కాకుండా అంగన్వాడీల పై దుర్మార్గపు చర్యలకు దిగుతుండడం ముఖ్యమంత్రి విజస్వరూపానికి విలువెత్తు సాక్ష్యం అన్నారు. పాలకులు ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలే తప్ప ఉద్యమాలను అణచివేయాలని ప్రజా గొంతు నొక్కాలని ఆలోచనతో ఉంచకూడదని హితవు పలికారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొదటి నుంచిప్రశ్నించే వాళ్ళ గొంతును నొక్కేయాలనే విధానాన్ని అమలు వస్తుందని, ఎవడు ఉద్యమిస్తే వాళ్లే వైసిపి వ్యతిరేకులుగా మాపిస్తుందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోండని అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న దీక్షకు స్పందించాల్సిన ప్రభుత్వం విరుద్ధ ప్రకటన చేసి భయ భ్రాంతులకు గురి చేస్తూ వారికి మరింత కదుపు మండేలా చేస్తుండన్నారు ప్రభుత్వం వి అంగన్వాడీ వర్కర్స్ పట్ల ప్రదర్శిస్తున్న తీరు సరికాదని మండిపడ్డారు. వెంటనే వారికి ఇచ్చినటువంటి హామీని నెరవేరుస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని దానికి సంబంధించిన జి.ఓ ను విడుదల చేయాలన్నారు నిన్న రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఆందోళనను చూసైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ స్పందించాలని సిఐటియుగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకుల వేంకటేశ్వర, రేష్మ, ప్రభావతి, మయూరి, స్వర్ణలత,పావని,వరలక్ష్మి, శిరీష, వెంకటలక్ష్మ సౌజన్న, మహేశ్వరి, బాపు జాన్ తదితరులు పాల్గొన్నారు

# టిడిపి తోనే బిసి లకు రాజ్యాధికారం.

### జయహెూ బీసీ కార్యక్రమం లో టిడిపి బీసీ నాయకులు గుత్తికొండ త్యాగరాజు.



మదనపల్లె జనవరి 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : టిడిపి తోనే బిసి లకు రాజ్యాధికారం సాధ్యమని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిది గుత్తికొండ త్యాగరాజు అన్నారు. గురువారంవిజయవాడ టిడిపి జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రారంబించినజయహెూ బీసీ కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ టిడిపి బిసి లకు వెన్నెముక అన్నారు. బిసిలకు అత్యున్నత అవకాశాలు కల్పించి నాయకులు గా మార్చిన పార్టీ టిడిపి అని రానున్న ఎన్నికల్లో బిసి లు చంద్రబాబు నాయుడు వెంట నడుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపి బీసీ నాయకులు మోడెం సిద్దప్ప, సురేంద్ర యాదవ్, తులసీదర్ నాయిడు, దేరంగుల నారాయణ, మౌలా, నాగమల్లప్ప, డి. శ్రీనివాసులు, వేణుగోపాల్ లు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా క్రిస్టియన్ చైర్మన్ మరియు స్టేట్ జాయింట్ సెక్రెటరీ లకు ఘనంగా సన్మానం.

మదనపల్లె జనవరి 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా క్రిస్టియన్ చైర్మన్ మరియు స్టేట్ జాయింట్ సెక్రెటరీ లకు పాస్టర్లు ఘనంగా సన్మానం చేశారు. గురువారం రాజంపేట బేతేలు చర్చి నందు రాజంపేట యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు రాష్ట్ర క్రైస్తవ విభాగం వైఎస్ఆర్పిపి జాయింట్ సెక్రెటరీ పి వెంకటేష్ , అన్నమయ్య జిల్లా వైయస్సార్పిపి చైర్మన్ బోనాసి జాన్ బాబు లు నియోజకవర్గపు పాస్టర్లతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం క్రైస్తవులకు చేస్తున్న ప్రయోజనాలను వారికి వివరించారు. రాజంపేట లో సమాధుల స్థలము, ప్రహరీ గోడ, క్రిస్టియన్ కమిటీ భవనము నిర్మాణానికి శాసన సభ్యులకు, రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వారికి తెలియజేయడం జరిగినది. క్రైస్తవుల సమస్యలు పరిష్క రించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. భారత దేశంలో మొదటి సారిగా పాస్టర్లు ను గౌరవించి గౌరవ వేతన మంజూరు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం తరపున క్రిస్మస్ పండుగను జరిగించినందుకు ముఖ్యమంత్రి కి పాస్టర్ల అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోతున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పాస్టర్ల అందరూ సహకరించాలని కోరారు. రాజంపేట శాసన సభ్యులకు, పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని వారి కొరకు ప్రార్థించాలని జానుబాబు కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు దయ ప్రేమ సాగర్, మార్టిన్,





పాస్టర్ మార్టిన్ లూథర్, పాస్టర్ ప్రేమ్ కుమార్, పాస్టర్ ఫిలోమాన్, పాస్టర్ విజయ్ కుమార్, పాస్టర్ జీవ ప్రకాష్, పాస్టర్ జాన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

05.01_Thur-Tharanam 1-8.qxd 1/4/2024 7:20 PM Page 3



# అవ్వ ,తాతల సంతోషమే ముఖ్యమంత్రి లక్ష్యం

## శాసనసభ్యులు మేడా,జడ్పీ చైర్మన్ ఆకెపాటి




రాజంపేట,జనవరి,4 (తరణం ప్రతినిది)అవ్వ ,తాతల సంతోషమే రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి అన్నారు. గురువారంరాజంపేట మున్సిపల్ కార్యాలయం లో నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం మరియు పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుకను రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డిలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవ్వ , తాతలు, వికలాంగుల , వితంతువుల సంతోషమైన జీవితం గడపడమే లక్ష్యంగా వారి జీవన ప్రమాణంలో మార్పు




తీసుకువచ్చే విధంగా వైయస్సార్ పెన్షన్ కానుకను అందచేయడం జరుగుతున్నదన్నారు. తాను చేపట్టినటువంటి ప్రతి అంశాన్ని ఆచరణలోకి తీసుకువచ్చి గ్రామ , వార్డు సచివాలయాల ద్వారా వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులు ఇంటి వద్దకే చేర్చడం జరుగుతుందన్నారు. నేడు ఇచ్చిన మాట ప్రకారం రూ. 3000 రూపాయలకు పెన్షన్ కానుకను రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ప్రతినెల 1వ తేదీ సూర్యోదయం కంటే మునుపు వాలంటీర్ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందజేస్తున్నారని, గతంలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ లేదన్నారు. ఇచ్చిన హామీలను ఎక్కడా కూడా వివక్షత చూపకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ ఫలాలు అందజేయడం జరిగిందన్నారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి సౌకర్యం కల్పించామన్నారు. ఈ విధమైన పాలన అందజేస్తున్న జగనన్నకు ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్లు, రాజంపేట వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు , మున్సిపల్ కమిషనర్ ఎం. జనార్దన రెడ్డి ,మున్సిపల్ సంబంధిత అధికారులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను వేధిస్తే పుట్టగతులుండవు.

## యుటిఎఫ్




కడప జనవరి 4 (తరణం విలేకరి)ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పుట్టగతులుండవని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు హెచ్చరించారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కడప కలెక్టరేట్ వద్ద ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు 12 గంటల పాటు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బి.లక్ష్మీ రాజా, మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ తక్షణం పరిష్కరిస్తానని హామీ ఇచ్చి, ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయులను నిట్ట నిలువునా మోసం చేశారని ఆరోపించారు. ఈ నాలుగున్నరేళ్ళ కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒనగూరిందేమీ లేదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన పిఆర్సీ, డిఏ, మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్మును సైతం కాజేసి ప్రభుత్వ అవసరాలకు మళ్లించారన్నారు. ఉద్యోగులు తమ పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, గృహ నిర్మాణాల ఖర్చుల కోసం రుణాలకు దరఖాస్తు చేస్తే సంవత్సరాల తరబడి చెల్లింపులు లేవన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల తుది చెల్లింపులను సైతం ఈ ప్రభుత్వం చేయడం లేదంటే ఉద్యోగ, ఉపాధ్యాయులను ఏ స్థాయిలో వేధింపులకు గురి చేస్తున్నదో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి భేషుగ్గా ఉందని ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే మరోపక్క ఉద్యోగులకు ఒకటో తేదీ జీతాలు కూడా చెల్లించడం లేదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సీ బకాయిలు 6246 కోట్లు, పిఆర్సీకి ముందు డిఏ బకాయిలు 1136 కోట్లు, పిఆర్సీ తరువాత డిఏ బకాయిలు 4884 కోట్లు, ప్రావిడెంట్ ఫండ్ రుణాలు, అంతిమ చెల్లింపుల బకాయిలు 1000 కోట్లు, ఏపీజిఎల్ఐ రుణాలు, తుది చెల్లింపులు 330 కోట్లు, సరెండర్ లీవ్,ఇతర బకాయిలు 4500 కోట్లు, కలిపి మొత్తంగా 18,096 కోట్ల రూపాయలను ఉద్యోగులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఇవి కాక సిపిఎస్ ఉద్యోగుల ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటా సుమారు 2500 కోట్లు ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల పక్షపాతిగా ఉంటానని పదేపదే ప్రకటించుకున్న ముఖ్యమంత్రి ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకపోవడమే ఉద్యోగుల పక్షపాతిగా కొలబద్దనా అని వారు ప్రశ్నించారు. సంక్షేమ పథకాలను బటన్ నొక్కడం ద్వారా అమలు చేస్తున్నామని ప్రకటించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బకాయిల బటన్ ఎందుకు నొక్కడం లేదని నిలదీశారు. 2023 జూలై 1వ తేదీ నుండి నూతన పిఆర్సీ ని అమలు చేయాల్సి ఉండగా కమిషన్ ను నియమించిందే తప్ప, విధి విధానాలు రూపొందించి అమలు చేసిన పాపాన పోలేదన్నారు. వెంటనే పిఆర్సీని అమలు చేయాలని, ఈ లోపు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిల చెల్లింపుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దిగి రాకపోతే రాబోయే ఎన్నికలలో ఉద్యోగులు కూడా బటన్ నొక్కుతారని, అందుకు తగిన మూల్యం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం దిగిరాకపోతే జనవరి 9, 10 తేదీలలో విజయవాడలో 36 గంటల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి ఎ.రామ్మోహన్, ప్రముఖ కవి చెన్నకేశవులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సునీల్ కుమార్, రాష్ట్ర నాయకులు సగిలి రాజేంద్ర ప్రసాద్ ధర్నాకు మద్దతు తెలిపి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు జిల్లా కార్యదర్శులు డి.వి.రవీంద్రుడు, సి.శ్రీనివాసులు, కె.చెన్నయ్య, సి.వి.రమణ, కె.మురళీకృష్ణ, ఎల్.చంద్ర ఓబుల్ రెడ్డి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, డి.రూతు ఆరోగ్య మేరీ, ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎం.ప్రభాకర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్, కో కన్వీనర్స్ కె.గంగయ్య, ఎల్.కరీముల్లా, అంధ ఉపాధ్యాయులు పార్థసారథి, లక్ష్మణరావు,ఎం.వెంకటయ్య, ఎస్.రమణా రెడ్డి, బి.వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడి ఉద్యోగులకు సాయినాథ్ శర్మ పదిలక్షల భీమా

## మానవత్వం ఉన్న మహామనిషి సాయినాథ్ శర్మ అంగనవాడి ఉద్యోగుల్లో వెల్లి విరుస్తున్న ఆనందం.

కమలాపురం, జనవరి 4 (తరణం విలేఖరి)కమలాపురం నియోజకవర్గం లోని కమలాపురం పెండ్లిమర్రి వీరపునాయుని పల్లె చెన్నూరు చింతకొమ్మదిన్నె వల్లూరు మండలాల లోని అంగనవాడి ఉద్యోగులకు కమలాపురం నియోజక వర్గ ప్రజా నాయకుడు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి పుణ్య భూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో పది లక్షల రూపాయల యాక్సిడెంట్ భీమా పథకం ప్రారంభించారు. కమలాపురం పట్టణంలోని సాయినాథ్ శర్మ కార్యాలయంలో బుధవారం నాడు సాయంత్రం ఈ కార్యక్రమం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్సూరెన్స్ కార్యక్రమానికి ఇండియన్ పోస్టల్ కడప జిల్లా అధికారి సుశీల్ కుమార్ ఇండియన్ పోస్టల్ బ్యాంక్ అధికారులు రాజగోపాల్ విజయ బాబు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నెమలి రమణా రావు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎలా పోస్టల్ శాఖ అధికారి విజయబాబు మాట్లాడుతూ చిరుద్యోగులైన అంగన్వాడి ఉద్యోగులకు సాయినాథ్ శర్మ మంచి మనసుతో పది లక్షల రూపాయల ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ చేయడం చాలా శుభ పరిణామం అన్నారు. ఈ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అంగన్వాడీ ఉద్యోగులకు ప్ర ప్రథమంగా ఇటువంటి సంక్షేమ కార్యక్రమం సాయినాథ్ శర్మ చేపట్టడం ఈ ప్రాంతా అంగనవాడి ఉద్యోగుల అదృష్టమన్నారు. సాయినాథ్ శర్మ మాట్లాడుతూ గ్రామాల్లో ఎంతోమందికి చిన్న పిల్లల నుంచి



గర్భవతుల వరకు నిజాయితీగా నిబద్ధతగా సేవలందిస్తున్న అంగన్వాడీల ఉద్యోగులకు తాను చేస్తున్న ఇన్సూరెన్స్ సహాయం కాదని ఇది ఒక బాధ్యత తో కూడుకున్న కార్యక్రమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో దూరం నుంచి ప్రాజెక్టు కార్యాలానికి అంగన్వాడి ఉద్యోగులు వస్తుంటారని అటువంటి వారికి ఒక మంచి భరోసా భద్రత ఇవ్వాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కమ్యూనిస్టు నియోజక వర్గ నాయకుడు చంద్ర అంగన్వాడి ఉద్యోగుల వివరాలు అందించారని చెప్పారు. గ్రామాల్లో పనిచేసే అంగనవాడి ఉద్యోగులు ఇటువంటి చీకుచింత లేకుండా వారికి ఐదు సంవత్సరాల పాటు సంవత్సరానికి పది లక్షలు చొప్పున ఇన్సూరెన్స్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలోని అంగనవాడి ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ప్రజల విశ్వాసం కోల్పోయిన జగన్.

## జగన్ మాటలను తల్లి, చెల్లి నమ్మరు. ప్రజలేం నమ్ముతారు. టీడీపీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్.

మదనపల్లె జనవరి 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సీఎం జగన్మోహన్ రెడ్డి మాయ మాటలను ఆయన తల్లి, చెల్లే నమ్మరని ఇక ప్రజలేం నమ్ముతారంటూ టీడీపీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ఎద్దేవా చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవులు, అధికారం ఎవరికీ శాశ్వితం కాదన్నారు. అధికారం కోసం తల్లి, చెల్లిని పక్కన పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎప్పుడైతే వారిద్దరిని పక్కన పెట్టి పాలన సాగించాడో అప్పుడే ప్రజల్లో కూడా ఆయనపై ఉన్న నమ్మకం పోయిందన్నారు. తప్పుడు వాగ్దానాలు, అమలుకాని హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. ప్రజా ద్రోహి జగన్ కు రోజులు దగ్గర పడ్డాయని వచ్చే ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని వివరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిక్కెట్ల కేటాయింపులో సిట్టింగ్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, సీనియర్ నాయకులకు అన్యాయం చేస్తున్నాడని తప్పుబట్టారు. దాంతో వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరుతున్నట్లు వివరించారు. వైసీపీలో



వలసలు మొదల య్యాయని దీంతో తెలుగుదేశం పార్టీకి జనబలం పెరుగుతున్నట్లు స్పష్టం చేశారు. వై నాట్ 175 అని గర్వంగా మాట్లాడిన జగన్ కు ఓటమి భయం పట్టు కుందన్నారు. టీడీపీలో చేరికలను చూసి వణుకుతున్నాడని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ-జనసేన విజయం సాధించి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటూ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాటకొండ మధుబాబు ప్రతాప్, రాజన్న, రాంబాబు లు పాల్గొన్నారు.

# నేటి నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం. ఎంపిడిఓ



మదనపల్లె జనవరి 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె మండలం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈ నెల 5 వ తేది నుండి 11 వరకు 22 విలేజ్ హెల్త్ క్లినిక్ ల పరిధిలో మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేయడం జరుగుతుందని మదనపల్లిమండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాను ప్రసాద్ తెలిపారు. గురువారం అయన మాట్లాడుతూ సి. టి. యం పీహెచ్సి పరిధిలో వున్న 10 విలేజ్ హెల్త్ క్లినిక్ లు, బొమ్మనచేరువు పీహెచ్సి క్రింద వున్న 10 విలేజ్ హెల్త్ క్లినిక్ లు చెంబకూరు పీహెచ్సి క్రింద వున్న 2 విలేజ్ హెల్త్ క్లినిక్ లు (మాలెపాడు, పెంచుపాడు) నందు యం.పి.డి.ఓ ఆధ్వర్యంలో ఆయా మెడికల్ ఆఫీసర్లు, స్పెషలిస్ట్ డాక్టర్స్ చే ఉచిత వైద్య చికిత్సలు అందించబడునన్నారు. కావున ఆరోగ్య సమస్యలు వున్న ప్రజలందరూ మీ మీ విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో క్యాంపు జరిగే తేదీలలో ఆధార్ కార్డు నకలు, ఆరోగ్య శ్రీ కార్డ్ తో హాజరై కోవిడ్ నిబంధనలు మాస్క్ దరించి క్యాంపుకు హాజరుకావాలని కోరారు. అలాగే మండల స్థాయిలో జిల్లా పంచాయతీ ఆఫీసర్ లేదా స్పెషల్ ఆఫీసర్, జిల్లాస్థాయిలో కలెక్టర్ డి యం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో క్యాంపులు నిర్వహించబడునని చెప్పారు. ఈ క్యాంపుల కు మండల అధ్యక్షులు, జిల్లా ప్రాదేశిక సభ్యులు, మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిదులు, వాలంటీర్లు హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి...

## ఎమ్మెల్యే వరప్రసాద్ రావు.. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ

నెల్లూరు జనవరి 4 (తరణం బ్యూరో )ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విడతల వారీగా పించన్లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు.గూడూరు రెండోపట్టణ పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాంతంలో ఉన్న జీ.ఎస్సార్ పురపాలక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొని వృద్ధులకు పించన్లు పంపిణీ చేశారు. గూడూరు రెండోపట్టణ పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాంతంలో ఏర్పాటై ఉన్న జీ.ఎస్సార్ పురపాలక పాఠశాలలో పించన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ హాజరయ్యారు..వారి చేతులమీదుగా వృద్ధులకు పించన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ..మాట తప్పని, మడమ తిప్పని నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు..పేదలకు ఇచ్చిన హామీ మేరకు అన్నీ సంక్షేమ పథకాలు అందించారని కొనియాడారు.చంద్రబాబు హయాంలో పించన్లు పెంచలేదని, అభివృద్ధి పనులు శిలాఫలకాలనే పరిమితమయ్యాయని వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ...వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన




హామీలన్నింటినీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుచేశారన్నారు.పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంను చేయాలని,అందరూ సహకరించాలని కోరారు.చెప్పిన ప్రకారం పించన్ ను మూడు వేల రూపాయలకు పెంచారని ఆమె వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, వైకాపా పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు,నాయకులు కోడూరు మీరారెడ్డి,రాఘవరెడ్డి,సుబాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ లో చేరడం ఆంధ్రప్రదేశ్ కు శుభపరిణామం.

### రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో స్వీట్స్ పంచుకొని సంబరాలు.



మదనపల్లె జనవరి 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ):దివంగత సియం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వై ఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ లో చేరడం ఆంధ్రప్రదేశ్ కు శుభపరిణామమని మదనపల్లె నియోజకవర్గం పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మంచి రోజులు వస్తాయని ఆశా బావాన్ని వ్యక్తం చేశారు. మాజీ సీఎం దివంగత నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ వై ఎస్ షర్మిలమ్మ , ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గె ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసుకొని పార్టీ లో చేరడం తో కాంగ్రెస్ బలపడటానికి దోహద పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యస్ రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నాయకులు, కార్యకర్తలు స్విట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మదనపల్లె మండల అధ్యక్షులు వై. సురేంద్ర రెడ్డి, పట్టణ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ, మహబూబ్ పిర్, షేక్ అన్వర్, సమీర్, వై. రవి, పాలెటి, రమణ, సయ్యద్, బయ్యారెడ్డి, అర్భాజ్, అమిర్ జాన్, వెంకటరమణ, భానుప్రకాష్ లు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై ప్రభుత్వ మొండివైఖరి వీడాలి

### -డివైఎఫ్ఐ కడప నగరకార్యదర్శి డి.ఎం. ఓబులేసు.



కడప , చిన్న చౌక్, జనవరి -04-(తరణం విలేఖరి)-అంగన్వాడీలతో పెట్టుకున్న ఏప్రభుత్వం కొనసాగిన చరిత్రలేదని, అంగన్వాడీలపై ప్రభుత్వ మొండివైఖరి వీడాలని డివైఎఫ్ఐ కడప నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు హెచ్చరించారు.రూరల్ లో అంగన్వాడీ దీక్షలు 24వరోజుకు చేరుకున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగభద్రత కల్పించాలని, సమానపనికి సమానవేతనం 26000 వేల రూపాయలు ఇవ్వాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనకోసం వారు 24 రోజులుగా సమ్మె చేస్తున్నారని,ప్రభుత్వం మాత్రం సమ్మెను ఏవిధంగానైనా విచ్చిన్నం చేయాలని ప్రయత్నించడం శోచనీయమన్నారు.రాష్ట్ర ఆర్థికపరిస్థితి బాగోలేదని చెబుతూనే మరోవైపు అన్నిసమస్యలు పరిష్కరించాం, అయినా సమ్మెచేస్తున్నారని అంగన్వాడీలపై తప్పుడుప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు.24 రోజులుగా కుటుంబాలకు దూరమై వారు రోడ్లమీదకు వచ్చారని పండుగలు, పబ్బాలుకూడా పస్తులతో గడిచి పోతున్నాయని, సంతోషాలు దూరమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలుచేసినా వెనుకడుగు వేసేదిలేదని ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకొని హక్కులు సాధించుకుంటామని అంగన్వాడీల సత్తాచాటుతామని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు నాగలక్ష్మి, సావిత్రి, మంగోలి తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురంనియోజకవర్గ పాత్రికేయులకు సాయినాథ్ శర్మ బీమా సదుపాయం.



కమలాపురం,, జనవరి, 4(తరణం విలేకరికమలాపురం పట్టణానికి చెందిన ప్రజా నాయకుడు, రాష్ట్ర టీడీపీ మాజీ కార్యదర్శి,పుణ్య భూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్యసాయినాథ్ శర్మ నూతనసంవత్సర శుభాకాంక్షలతో కమలాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రులకు అందరికీ ప్రతి ఒక్కరికీ రూ.10 లక్షల విలువచేసే ప్రమాదభీమా తన సొంతనిధులతో ఇన్సూరెన్స్ చేపిస్తానని నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుటకు వెళ్లిన స్థానిక మీడియా సభ్యులతో ముచ్చటి స్తూ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ తెలిపారు. పాత్రికేయ మిత్రులు సాయినాథ్ శర్మకుకృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మె రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### ఏఐటియుసి

కడప జనవరి 4 (తరణం విలేకరి)మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె చర్చల ద్వారా నివారించాల్సిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రోజువారి దినసరి కూలీలు తెచ్చి కార్మికులను అదిరించి బెదిరింపులకు పాల్పడడం సరైనది కాదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కేసి. బాదుల్లా, నగర అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తారక రామారావు లు తెలిపారు.మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో కండ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని ఈ ప్రభుత్వాన్ని చూడలేమని వినూత్నంగా నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పలికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనాలు వర్తింపజేయాలని అడగడమే నేరమని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం మొండిగా బెషజాలకు పోకుండా ప్రజా ఆరోగ్యాలు దృష్టిలో ఉంచుకొని సమ్మె నివారణకు ముందుకు రావాలని కోరారు.మున్సిపల్ కార్మికులకు కనీసవేతనం రూ. 26వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.పట్టణాల విస్తరణతో కార్మికుల సంఖ్యను పెంచడంతోపాటు , ఆప్కాస్ ద్వారా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించడంతో పాటు వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, గ్రాట్యూటీ, పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు .ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు




నైపుణ్యాన్ని బట్టి వేతనాలు చెల్లించాలని.శాశ్వత ఉద్యోగులకు ఆర్జిత సెలవులు, జీపీఎఫ్ ఖాతాలు, హెల్త్ కార్డుల్ని జారీ చేయాలని డిమాండ్ చేశారు.నాన్ మస్టర్ రోల్ ఉద్యోగులకు కనీస టైమ్ స్కేల్ అమలు చేసి , కరవు భత్యం చెల్లింపు, పాఠశాలల్లో అయాలకు కనీస వేతన చెల్లింపు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గున్నా గోవిందు, కంచుపాటి జాన్, వెంకటాద్రి, చంద్ర, మేలంగి రాజశేఖర్, నరసింహులు,శీను దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే మునయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిందాల్ పవర్ లిమిటెడ్ సంస్థ ద్వారా అంబులెన్స్

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెండా ఊపి అంబులెన్స్ ప్రారంభించిన.. ఆర్డీవో కిరణ్ కుమార్..

నెల్లూరు జనవరి 4(తరణం బ్యూరో )జేఎస్పీ ఫౌండేషన్ ద్వారా సి.ఎస్.ఆర్ నిధుల కింద మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు తెలియజేశారు. వరగలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిందాల్ పవర్ లిమిటెడ్ దాతృత్వంతో అంబులెన్స్ ఎమర్జెన్సీ సర్వీసును ఆర్డిఓ కిరణ్ కుమార్ చేతుల మీదుగా కంపెనీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.చిల్లకూరు మండలం వరగలిలో ఏర్పాటై ఉన్న జిందాల్ పవర్ లిమిటెడ్ కంపెనీ సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ ను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కిరణ్ కుమార్ చేతులు మీదుగా ఎమర్జెన్సీ సర్వీసును కంపెనీ ప్రతినిధులతో కలిసి జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం తుఫాన్ బాధితులకు రెడ్ క్రాస్ సిబ్బంది ద్వారా నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... జిందాల్ పవర్ లిమిటెడ్ కంపెనీ ద్వారా సి.ఎస్.ఆర్ నిధుల కింద చుట్టుపక్కల గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని,ఇదివరకే తుఫాన్ బాధితులను ఆదుకునేందుకు




తమ ప్లాంట్ ద్వారా చేయూతను అందించడం జరిగిందని,సంస్థ అందించిన అంబులెన్స్ లో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి ఒక్కరూ ఈ ఎమర్జెన్సీ సర్వీసును ఉపయోగించుకోవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జందాల్ పవర్ లిమిటెడ్ హెచ్ ఆర్ హెడ్ విల్సన్, ప్లాంట్ సపోర్ట్ మన్సూరీ, వైస్ ప్రెసిడెంట్ జిందాల్ పాడి, సి.ఎస్.ఆర్ మాత్యు,జోబెన్,లీల.తహసీల్దార్ శ్రీనివాసులు,మెడికల్ అధికారి గీతామని,స్థానిక నాయకులు జానకి రామ్ రెడ్డి. రెడ్ క్రాస్ ప్రతినిధులు ప్రతీత్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీరబల్లిలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపు ప్రారంభం

### ప్రతి విద్యార్థి సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలి వీరబల్లి ఎంపీడీవో మల్లీశ్వరి

అన్నమయ్య జనవరి 4 (తరణం బ్యూరో) అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి మండల కేంద్రంలోప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరబల్లి మండల ఎంపీడీవో మల్లీశ్వరి హాజరైనారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని దత్తత గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అంటువ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు . కళాశాల ప్రిన్సిపల్ జి రఘురామయ్య మాట్లాడుతూ విద్యార్థులలో సమాజ సేవ అలవర్చుకోవడం వల్ల పిల్లలలో ప్రతిభా సామర్థ్యాలు పెరుగురతాయని ప్రజల మధ్య ఉండే తారతమ్యాలు అసమానతలు సమస్యలపై అవగాహన వస్తుందన్నారు. అదేవిధంగా జీవితంలో మంచి పౌరుడిగా సమస్యలకు పరిష్కారం కనుగొనే విధంగా అవకాశం లభిస్తుందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ శ్యాంసుందర్ రెడ్డి గారు మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో వాలంటర్ గా నమోదు కావడం వల్ల సమాజంలో విపత్కర




పరిస్థితులు ఎదురైనప్పుడు తమ వంతు బాధ్యతగా వరదలు తుఫానులు భూకంపాలు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు దానిలో పాల్గొని బాధితులకు భరోసానిచ్చి సహాయాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులకు గాలివీటి ధర్మారెడ్డి, అధ్యాపకులు , వాలంటీర్లు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి కుటుంబాల గురించి మాట్లాడటం ఆశ్చర్యం

### - కొణతాల వెంకటరావు

(అనకాపల్లి.జనవరి04, తరణం (ప్రతినిధి)జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ని మూడు ముక్కలాట లాగా నాలుగున్నర సంవత్సరాలుగా పాట పాడినందుకు అదే మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలుగా విడిపోతుందని ఒకటి కాంగ్రెస్ మరొ కొంతమంది టిడిపి జనసేన పార్టీల్లో చేరిపోతున్నారని,ఇంకొకటి వైసిపి గా మిగిలిపోతుందని, 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా నేనే ఉంటానని ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డికి ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విరుచుకుపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ ఉద్దేశాలు చెప్పవలసిన సమావేశాల్లో రాజకీయాలు మాట్లాడడం ప్రతిపక్ష పార్టీలపై ఏడవడం, విద్యార్థులకు మూడు పెళ్లిళ్లు గురించి హితబోధ చేయడం, కుటుంబాలు చీలిక గురించి మాట్లాడడం,వైసిపి శాసనసభ సాక్షిగా కుటుంబ వ్యక్తుల గురించి నీచంగా మాట్లాడే స్థితికి తీసుకువచ్చిన జగన్ రెడ్డికి ఇప్పుడు తన కుటుంబమే చీలిపోతున్న విషయం జ్ఞాపకం రావడంతో ఏడవడం మొదలు పెట్టారని వెంకటరావు ఎద్దేవా చేశారు. 2014 నుండి జగన్ రెడ్డి కులాలలో చిచ్చు పెట్టడం, రాష్ట్రాన్ని రావణ కాష్ట చేయడం,తూర్పుగోదావరి జిల్లాలో అనేక కుటుంబాలను విడగొట్టి ద్వేషాలు పెంచి పోషించి, ముఖ్యమంత్రి పీఠం ఎక్కగానే తన ఇంట్లోనే తానే చిచ్చు పెట్టుకొని అమ్మనీ,చెల్లిని వెల్లగొట్టి,ఇతరులపై బురదజల్లే నైజం జగన్ రెడ్డికే ఉందని,ఇప్పుడు కుటుంబాల గురించి మాట్లాడటం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని వెంకటరావు అన్నారు.అదే మాదిరిగా అనకాపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ పరిస్థితి వైసీపీలో కుడితిలో పడ్డ ఎలక లాగా కొట్టుమిట్టాడుతున్నారని, చేసిన పనితీరు అధ్వానంగా ఉండటం వల్ల గ్రాఫ్ పడిపోయి, వచ్చే ఎన్నికల్లో సీటు లేదని తెలిసి జగన్ రెడ్డి లాగే ఏడవడం మొదలు పెట్టారని, తానేదో అనకాపల్లి నియోజవర్గం అభివృద్ధి చేసినట్లు ప్రజలతో విడదీయరాని అనుబంధం ఉందునట్లు చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందని, అమర్నాథ్ అభివృద్ధిలో శాశ్వతంగా గుర్తుపెట్టుకునే ఒక కార్యక్రమంగాని,హామీలు ఇచ్చిన ఏ ఒక్కటి నెరవేర్చలేదని,తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ ఆధునీకరణ చేస్తామని చెప్పి



అమ్మకానికి పెట్టారని, రైతాంగానికి సాగునీరు అందించే గ్రోయిన్ మరమ్మతులు చేయించి రైతులకు పంటలు పండించే సౌకర్యం కల్పిస్తామని చెప్పి నెట్టేటి ముంచినందుకా గుర్తు పెట్టుకోవాలా,డిగ్రీ కళాశాల తెచ్చినందుకు గుర్తు పెట్టుకోవాలా,38 కోట్లు తీసుకువచ్చి 300 పడకల ఆసుపత్రిగా, ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రి అభివృద్ధి చేసినందుకు గుర్తు పెట్టుకోవాలా, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిట్కో గృహాలు విశాఖ వాసులకు ఇచ్చినందుకు అనకాపల్లి వాసులతో విడదీయరాని అనుబంధం ఉందని గుర్తుపెట్టుకోవాలా ప్రజలు ఎంతో నమ్మకంతో విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించిన ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేదని వైసిపి తో పాటు ప్రజలు విశ్వాసం కోల్పోవడం వల్లే అమర్నాథ్ దీన పరిస్థితి కనపడుతుందని మంత్రిగా ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి తీసుకురాలేని అసమర్థ కోడిగుడ్డు మంత్రిగా గుర్తుండిపోతారని,ఈ విధంగా అనకాపల్లితో అనుబంధం ఉంటుందని వెంకటరావు వ్యాఖ్యానించారు.విలేకరుల సమావేశంలో బీసీ నాయకులు దూలం ప్రసాద్ టిఎన్టియుసి నాయకులు సాలాపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు సావిత్రిబాయి ఆదర్శం

## ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ కృష్ణా మాల్

శేరిలింగంపల్లి, జనవరి 04 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం భావితరాలకు సావిత్రిబాయి పూలే ఆదర్శప్రాయురాలని ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ కృష్ణ మాల్ (కేరళ) అన్నారు. సావిత్రిబాయి పూలే 193 జయంతి కార్యక్రమాన్ని స్టాలిన్ నగర్ లో ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ కృష్ణ మాల్ (కేరళ) మాట్లాడుతూ.. ఆనాటి సామాజిక అసమానతలలో మహిళా చదువుకోవాలంటేనే బ్రాహ్మణిజం ఆధిపత్యంలో చదువుకోలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తన భర్త జ్యోతిరావు పూలే మహిళలు చదువుకోవాలని మొదటిసారిగా తన భార్య సావిత్రిబాయికి చదువు నేర్పించి సమాజంలో మహిళలు కూడా అభివృద్ధి కావాలని బ్రాహ్మణిజాన్ని, అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని గురించి మొదటి మహిళగా ఆదర్శప్రాయంగా విద్యావంతురాలుగా సావిత్రిబాయి పూలేను సమాజంలో ముందు

ఉంచారని అన్నారు. బ్రాహ్మణిజం ఆధిపత్యంలో కులాలుగా, మతాలుగా ఆనాటి సమాజాన్ని చేర్చితే సావిత్రిబాయి పూలే సామాజికంగా మనుషులంతా సమానమేనని పురుషులు మహిళలు సమానత్వంతో జీవించిన రోజే సమాజం అభివృద్ధి అవుతుందని ముందు అడుగు వేసి మహిళలను కూడా గట్టి నాలుగు వందల పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలకు విద్య నేర్పించి సమాజ అభివృద్ధికి మొదటి అడుగు వేసిన గొప్ప నాయకురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. నేటి మనువాద పాలనకు వ్యతిరేకంగా పోరాడకుంటే మహిళలు వంటింటి కుందేలుగాను మగవారికి ఆధిపత్యంలో బతకవలసి వస్తుందని మనువాదానికి వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే ఆశయాలతో పోరాడాలని



అన్నారు. నేటి సమాజానికి సావిత్రిబాయి పూలే ఎంతో ఆదర్శప్రాయురాలని ఆమె అడుగుజాడల్లో నడిచిన రోజే మహిళలు మరింత అభివృద్ధి అవతారని సమాజం మరింత పురోగతం చెందుతుందని ఆ దిశగా అందరం ముందుకు సాగాలని తెలియజేశారు.ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరత్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కుంభం సుకన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ భాగ్యమ్మ, ఏ పుష్ప, పల్లె మురళి మియాపూర్ డివిజన్ నాయకులు, గూడ లావణ్య, ఎం రాణి డి.నరసింహ, ఎండీ సుల్తానా బేగం, ఇషాక్, గౌసియా బేగం, ఎండీ రజియా బేగం, మెరుగు నర్సింహా, విజయ్ లక్ష్మి, రిన్న, చాన్ బి, పుష్ప, శివమని, తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవస్వామి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ జనవరి 4(తారణ0 బ్యూరో) ఉత్తర వాహిని గోదావరి తీరాన గల అతి ప్రాచీన మహాదేవ అన్నపూర్ణ ఆలయంలో ప్రతిష్ఠించిన కాలభైరవ ఉత్సవంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జపటేల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వేద పండితులు ఆయనను సాధారణంగా ఆహ్వానించి కాలభైరవ ఆశీస్సులతో పాటు మహాదేవ అన్నపూర్ణ సహిత శివుని ఆశీర్వచనాలను అందించారు పండితులు శ్రీ శ్రీ యోగానంద సరస్వతి మహారాజ్ ఆలయ అర్చకులు చండీ ఉపాసకులు విష్ణుభట్ల కీర్తి రాఘవ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు జరిగాయి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరేఖా నాయక్ సైతం పాల్గొని పండితుల ఆశీర్వచనాన్ని పొంది కాలభైరవ అన్నపూర్ణ సమేత మహదేవ కర్ణ కటాక్షాల్ని పొందారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆలయ కమిటీ సభ్యులు పట్టణ ప్రజలు శ్రీరాం నగరవాసులు పలువురు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంత్యోత్సవం

శేరిలింగంపల్లి, జనవరి 04 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ పరిధిలోని బిక్షపతి ఎన్క్లేవు లో గల న్యూ గుడ్ షఫ్పర్డ్, చెవిటి, మూగ స్కూల్ నందు, సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిథిగా హాజరైన తాడిబోయిన రామస్వామి యాదవ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఆనంతరం, విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు పెన్సిల్స్, రబ్బర్స్, పండ్లు, బిస్కెట్స్, పంపిణీ చేసి, సావిత్రిబాయి పూలే భారతదేశ తొలి మహిళా సంఘసంస్కరణి, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలకు ముఖ్యంగా, స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహిళ, ఉద్యమకారిణి అని అన్నారు. అంతేకాకుండా స్త్రీ విముక్తి కోసం కృషి చేసిన నాయకి అని అన్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసిన, గొప్ప సంఘసంస్కర్త అయినటువంటి తన భర్త మహాత్మా పులే తో పాటు కలిసి నడిచి, కష్టాలు భరించి, ప్రపంచ చరిత్రలోనే భర్తతో కలిసి నడిచిన ఆదర్శ సహచారిణి, అని అన్నారు. శూద్రులకు పాఠశాలలు ఏర్పాటు చేసిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. వితంతువులకు పునర్వివాహము జరిపి, అనాథలైన గర్భిణీలకు పురుడు పోయటం వంటి కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. బాల్యవివాహాలకు సతీసహగమనానికి శిరోమండనం నిరసించారు. మహిళా హక్కులే మానవ హక్కులని నినదించిన ధీర వనిత అని అన్నారు. సంఘములో అనేక సంస్కరణలకై పాటుపడినటు వంటి పుణ్య దంపతులు సావిత్రిబాయి



దంపతులు అని, నేటి యువత మహిళా సంక్షేమానికి, మహిళా సంరక్షణకు, సంపూర్ణ సాధికారతకు, కృషి చేయడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మెరిసి, అధ్యాపకురాలు శ్రీదేవి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్ మల్లేష్, నరాల మహేశ్వర్ రెడ్డి, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వర రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయవాదిగా అడ్వకేట్ పట్టా పుచ్చుకున్న పి.మాణిక్ యాదవ్ ను సన్మానించిన..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జనవరి 04 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ కు చెందిన హైకోర్టు న్యాయవాదిగా అడ్వకేట్ పట్టాపుచ్చుకున్న ఐలాపూర్ గ్రామ నివాసి పి.మాణిక్ యాదవ్ ను పఠాన్ చేరు ముత్తంగి గ్రామంలో సన్మానించిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. న్యాయనికి కట్టుబడి ఉండాలని, అన్యాయాన్ని ఎదిరించాలని, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలవాలని వారిని గెలిపించాలని, న్యాయ పక్షాన నిలవాలని అని అన్నారు. దుర్మార్గులకు, కీచకులకు, సమాజ ద్రోహులకు శిక్షలు పడే విధంగా చేయాలని అన్నారు. మాణిక్ యాదవ్ ఇంతకింతకి ఎదగాలని జడ్జి స్థానానికి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ ప్రసాద్ యాదవ్, శేరిలింగంపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మారబోయిన రాజు యాదవ్, హరిబాబు యాదవ్, గంగల మల్లేష్ యాదవ్, అందెల కుమార్ యాదవ్, ఎర్ర గొల్ల సతీష్ యాదవ్, సిహెచ్ యాదవ్, కృష్ణ యాదవ్, తుమ్మటి మల్లేష్ యాదవ్, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాసం పై విప్ జారీ వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజ గంగన్న

ఖానాపూర్ జనవరి 4(తరణం బ్యూరో) పార్టీ గుర్తుపై గెలిచి వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజ గంగన్న అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో ఇటీవల అవిశ్వాస తీర్మానం పెట్టారు పార్టీల కతి%శీ%గా 9 మంది కౌన్సిలర్లు కలెక్టర్కు సమర్పించారు అయితే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు ఇతర పార్టీలకు మద్దతుగా వ్యవహరించద్దని పార్టీ గురువారం విఫ్ జారీ చేసింది ఈ మేరకు ఆర్డిఓకు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయాన్ని వెల్లడించారు ఈ నెల ఐదున జరగనున్న అవిశ్వాస సమావేశం కు ఒక రోజు ముందు పార్టీ పరంగా టిఆర్ఎస్ చర్యలు తీసుకుంది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజగంగన్నతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ నియోజకవర్గ సమన్వయకర్త రాథోడ్ రాము



నాయక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శనిగారపు శ్రవణ్ జిల్లా నాయకులు కొక్కుల ప్రదీప్ భూక్య గోవింద్ కార్మికుల సుమన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనలో కమీషనర్ తో కలిసి పాల్గొన్న..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, జనవరి 04 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 14,15,16 వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు కవితా శ్రీనివాస్ రెడ్డి,16వ వార్డ్ కౌన్సిలర్ సునిత, కో ఆప్షన్ సభ్యులు యునుస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, మోహన్ రెడ్డి, రామకృష్ణ, ప్రభాకర్, సత్యనారాయణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు



శేరిలింగంపల్లి, జనవరి 04 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజీవ్ గృహకల్ప (సాయిబాబా గుడి దగ్గర), దీప్తిశ్రీ నగర్ లలో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము. ప్రతి కాలనీకి ప్రథమ, ద్వితీయ, తృతీయ ఐదు కన్సొలేషన్ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని కొమిరిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం సాయిబాబా, రామస్వామి యాదవులు మాట్లాడుతూ..ఆరోగ్యాన్ని, పారిశుధ్యాన్ని, విజ్ఞానాన్ని మేళవించే సనాతన సాంప్రదాయమే ఇంటి ముందు ముగ్గులు వేయడం అని అన్నారు. ఈ ముగ్గులు అనేక రకాలు. ప్రతిరోజు ఇంటి పరిసరాలను పరిశుభ్ర పరిచి, గోమయంతో కళ్ళాపి చల్లి, బియ్యపు పిండితో రకరకాల రంగవల్లులను కళాత్మకంగా మహిళలు తీర్చిదిద్దుతారు. ముఖ్యంగా ధనుర్మాసంలో, ఈ బియ్యపు పిండి తినేందుకు చీమలుచేరి క్రిమి కీటకాలను లోపలికి రాకుండా కాపాడతాయి. అలాగే గోమయం వాసన వలన కూడా విషపూరితమైన కీటకాలు ఇంటి పరిసరాలలోకి రావు. దీని వలన పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా మానవులు ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం కలుగుతుంది. దీనితోపాటు చూడటానికి ఇంటి ముందు అందంగా కన్పిస్తాయి ముగ్గులు. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలకు జరిగే వ్యాయామం వలన అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నివేదికలు తెలుపుతున్నాయి అని అన్నారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్ మెంట్ కల్చర్ బాగా పెరిగిన తరువాత మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కను మరుగవుతున్న ప్రస్తుత తరుణంలో మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరానికి అందించదానికి, మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా తాటిచర్ల వరలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్ మల్లేష్, స్థానిక మహిళా నాయకురాళ్లు అనసూయ దేవి, కృష్ణకుమారి, భూదేవి , విజయలక్ష్మి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ 2 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

## బొజ్జ పటేల్



ఖానాపూర్ ( పెంబీ) జనవరి 4(తరణం బ్యూరో) ఖానాపూర్ నియోజకవర్గంలోనిపెంబి మండల కేంద్రానికి చెందిన వి.జగన్నాథం అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి యందు చికిత్స పొందారు.ఈ విషయాన్నీ ఎమ్మెల్యే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సిఎంరిలీఫ్ ఫండ్ కింద 2లక్షల రూపాయాలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పేదలకు అన్ని విధాలుగా ఆదుకునే ఏకైక ప్రభుత్వం తమదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ పాల్గొన్నారు

05.01_Thur-Tharanam 1-8.qxd 1/4/2024 7:20 PM Page 6



# దేశంలోనే ప్రప్రథంగా రూ 3 వేల పెన్షన్...

### ఎన్నికల హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుంది..

### నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి జనవరి 4 తరణం విలేఖరి అవ్వా తాతలు, వితంతువులు, వికలాంగులకు రూ 3 వేలు పెన్షన్ ఇస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఈ ఘనత సీఎం జగన్ కు దక్కుతుందనిఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం లక్కిరెడ్డిపల్లె ఎంపిడిఓ కార్యాలయం లో పండుగ వాతావరణం లో జరిగిన లక్కిరెడ్డిపల్లె మండల పెన్షన్ల పెంపు మరియు నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య లతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి మాట నిలబెట్టుకున్నారన్నారు.లక్కిరెడ్డి పల్లె మండలంలోనే 5వేలుకు పైగా పెన్షన్లు పంపిణీ అవుతున్నాయన్నారు. నెలకు పెన్షన్ల క్రింద రాయచోటి నియోజక వర్గ పరిధిలో రూ 13 కోట్లు, సంవత్సరానికి రూ 150 కోట్లు, నాలుగన్నరేళ్ల లో సుమారు రూ700 కోట్ల నిధులను పెన్షన్ల రూపంలో అందించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయి సమయంలో రాష్ట్రంలో 39 లక్షల పెన్షన్లకు రూ 400 కోట్లను మాత్రమే అందించారని ఆయన గుర్తుచేశారు.గతంలో కొత్త పెన్షన్ రావాలంటే ఒకరు చనిపోతేనే మంజూరు చేసేవారు. గతంలో కొత్త పెన్షన్ మంజూరు కావాలంటే ఎవరైనా చనిపోతేనే వచ్చేదన్నారు. జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాను పల్లెలకు వెళ్లినప్పుడు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయన్నారు.జగన్ పాలనకు చంద్రబాబు పాలనకు బేరీజు వేసుకోండి.చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు రాజ్యమేలాయన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జగన్ పాలనకు చంద్రబాబు పాలనకు బేరీజు వేసుకుని ప్రజలు వైఎస్ జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రి ని చేసేందుకు ఆశీర్వదించాలని శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఎంఎల్ఏ లుగా గెలవలేని లోకేష్,పవన్ లు జగన్ ను విమర్శించడమా?లి ఎంఎల్ఏ లుగా గెలవలేని లోకేష్,పవన్ లు జగన్ ను విమర్శించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు.తెలంగాణాలో బర్రెలక్కకు రాని ఓట్లు కూడా పవన్ కళ్యాణ్ అభ్యర్థులకు రాలేదన్నారు.మారీచులు ఒక్కటయ్యారు.. ప్రజలంతా ఒక్కటై జగన్ కు అండగా నిలవాలి.పేదలను గుండెల్లో పెట్టుకుని చూసు కుంటున్నందుకా ప్రతిపక్షాలు సీఎంజగన్ ను విమర్శిస్తున్నారా అని శ్రీకాంత్ రెడ్డి ప్రశించారు. పెన్షన్ల కోసం నెలకు రూ1900 కోట్లును ఇస్తున్నందుకా? డిబిటి ద్వారా వివిధ సంక్షేమ పథకాల కోసం రూ 2.50 లక్షల కోట్ల నిధులను ప్రజల ఖాతాలలో జమ చేసినందుకా? రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం,వంద పడకల ఆసుపత్రి, బస్ స్టాండ్ విస్తరణ,రైతు బజార్ తదితర అభివృద్ధి పనులు చేసినందుకా సీఎం జగన్ ను విమర్శిస్తున్నారని శ్రీకాంత్ రెడ్డి దుయ్యబట్టారు.నాడు నేడు తో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను అభివృద్ధి చేసినందుకా అని ప్రశ్నించారు.ఆసరా,చేయూత,అమ్మఒడి, విద్యా దీవెన,వసతి దీవెన తదితర ఎన్నో పథకాలును అందుస్తున్నందుకా అని ఆయన మండిపడ్డారు.మారీచులు ఒక్కటయ్యారని, ప్రజలంతా ఇక్కటై జగన్ కు అండగా నిలవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.ప్రతి చెరువుకూ నీళ్ళందిస్తాంకృష్ణా జలాలతో ప్రతి చెరువును నింపుతామన్నారు. ఇప్పటికే లక్కిరెడ్డిపల్లె మండలంలోని ప్పు చెరువులను సాగునీటితో నింపామన్నారు.ఇప్పుడు అవి చేస్తాం, ఇవి చేస్తామని చెప్పేవాళ్ళు కరోనా సమయంలో ఎక్కడికి పోయారోఎన్నికలు సమీపిస్తున్నందున ఇప్పుడు అవి చేస్తాం, ఇవి చేస్తామని చెప్పేవాళ్ళు కరోనా సమయంలో ప్రజల ఇబ్బందులు పడుతున్న సమయంలో ఎక్కడికి పోయారని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు.ఆసమయంలో తాము కరోనా బాధితులను కోవిడ్ ఆసుపత్రులకు వెళ్లి తోడుగా నిలిచామని, రూ 30 లక్షల సొంత డబ్బులుతో ఆనందయ్య మందును ఉచితంగా నియోజక వర్గంలో ఇంటింటికీ అందచేసామన్నారు.ధర్మానికి,అధర్మానికి జరుగుతున్న పోరాటంలో ధర్మానికి తోడుగా నిలవాలి.ఇప్పుడు జరగనున్న ఎన్నికలు ధర్మానికి,అధర్మానికి మధ్య జరుగుచున్నాయన్నారు.ధర్మం వైపు సీఎం జగన్ ఉన్నారన్నారు. చంద్రబాబువైపు అధర్మం, దుష్టచతుష్టమయం ఉన్నారన్నారని, చివరకు ధర్మమే గెలుస్తుందన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న సీఎం జగన్ కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలన్నారు.మీ బిడ్డగా..కుటుంభ సభ్యుడి వలే తోడుంటా...నియోజక వర్గ ప్రజల కష్ట సుఖాలులో మీ బిడ్డగా, కుటుంభ సభ్యుడి వలే తోడుగా వుంటానని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.అసైన్ మెంట్, చుక్కలభూములు, ఇనాం భూములకు సీఎం జగన్ న్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లు సమర సింహారెడ్డి, సుబ్బరాయుడు, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, విజయ భాస్కర్, రవి ఆచారి, సాదుల్ల, ఎంపీటీసీలు దస్తగిరి, లక్ష్మినారాయణ,జగన్ మోహన్ రెడ్డి,శంకర్ నాయుడు, సర్పంచులు సిద్ధక నాగిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజారెడ్డి, మాజీ సర్పంచులు కొండా ప్రసాద్ రెడ్డి, వెంకటాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు

# ఖానాపూర్ లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ విస్తృత పర్యటన

### పలు అభివృద్ధి కార్యక్రమాలు






ఖానాపూర్ జనవరి 4(తరణం బ్యూరో) ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మండలంలోని పలు గ్రామాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొని వివిధ అభివృద్ధి పథకాలను ప్రజాపాలనలో పాల్గొన్నారు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెందిన పలు చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ ఎమ్మార్వో పరిమల్ బౌమిక్ తో పాటు కాంగ్రెస్ నాయకులు దొనిలేని దయానంద్ మజీద్ నిర్మల రమేష్ గంగా నరసయ్య తోట సత్యం జహీర్ ఖాన్ తో పాటు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు తదుపరి మండలంలోని మేడమ్ పల్లి గ్రామంలో ప్రజా పాలనలో పాల్గొని అర్జీలు స్వీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ తీర్ధమని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జంగిలి శంకర్ ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి...

### ఎమ్మెల్యే వరప్రసాద్ రావు.. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ




నెల్లూరు జనవరి 4 (తరణం బ్యూరో )ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విడతల వారీగా పించన్లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు.గూడూరు రెండోపట్టణ పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాంతంలో ఉన్న జీ.ఎస్సార్ పురపాలక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొని వృద్ధులకు పించన్లు పంపిణీ చేశారు. గూడూరు రెండోపట్టణ పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాంతంలో ఏర్పాటై ఉన్న జీ.ఎస్సార్ పురపాలక పాఠశాలలో పించన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ హాజరయ్యారు..వారి చేతులమీదుగా వృద్ధులకు పించన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ..మాట తప్పని, మడమ తిప్పని నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు..పేదలకు ఇచ్చిన హామీ మేరకు అన్నీ సంక్షేమ పథకాలు అందించారని కొనియాడారు.చంద్రబాబు హయాంలో పించన్లు పెంచలేదని, అభివృద్ధి పనులు శిలాఫలకాలనే పరిమితమయ్యాయని వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ...వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుచేశారన్నారు.పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంను చేయాలని,అందరూ సహకరించాలని కోరారు.చెప్పిన ప్రకారం పించన్ ను మూడు వేల రూపాయలకు పెంచారని ఆమె వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, వైకాపా పట్టణ అధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు,నాయకులు కోడూరు మీరారెడ్డి,రాఘవరెడ్డి,సుబాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఈశ్వరి మహాదేవి ఆరాధన గురుపూజ మహోత్సవాలు

### - 3 వ తేది బుధవారం నుండి 8 వ తేది సోమవారం వరకు



బ్రహ్మంగారి మఠం, జనవరి 04(బాల గురయ్య, తరణం విలేఖరి) : భూత,భవిష్యత్తు, వర్తమాన కాలజ్ఞాన రచనలతో జనులను జాగృతి పరచిన జగద్గురువు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములు వారి ధర్మపత్ని, శ్రీ గోవిందమాంబదివ్యానుగ్రహంతో కుమారులైన శ్రీ గోవింద స్వామి, ధర్మపత్ని శ్రీమాతా గిరియంబ దంపతుల జేష్ట పుత్రికైన పరమేశ్వరి స్వరూపిణి యోగనిష్టా గరిష్టిణి జగన్మాతగా ఖ్యాతిగాంచిన శ్రీ ఈశ్వరీ మహాదేవి పవిత్ర సుదినమైన మార్గశిర బహుళ నవమి నాడు సజీవ సమాధి యోగ నిష్టవహించిన దివ్య సన్నిధియగు కందిమల్లాయ పురంలోని శ్రీ ఈశ్వరీ మహాదేవి మఠం నందు మఠాధిపతులు శ్రీ వీర శివ కుమార స్వామి ఆశీస్సులతో భక్తజన ద్రవ్య సహాయంతో ప్రతి సంవత్సరం ఆరాధన గురుపూజ మహోత్సవములు, అన్నదాన నిత్య నైమిత్తికాది కార్యక్రమములు నిర్వహిండం జరుగుతుంది.అలాగే శ్రీ శోభకృత్ నామ సంవత్సర మార్గశిర బహుళ నవమి శుక్రవారం 5 వతేది జరుగు ఆరాధన గురుపూజ మహోత్సవములకు రాష్ట్ర నలుమూలనుండి అమ్మవారి భక్తులు విచ్చేసి ఉత్సవాల్లో పాల్గొని శ్రీ మహాదేవి తీర్థ ప్రసాదములు స్వీకరించి తరింపగోరుచున్నామని మఠం యాజమాన్యం పేర్కొన్నారు.3 వ తేదీ బుధవారం ఉదయంప్రభాత సేవతో ప్రారంభమైన ఆరాధన ఉత్సవాలు నివేదన నీరాజనం, సాయంత్రం సూక్త పారాయణము, అభిషేకము, కుంకుమార్చన, రాత్రి కలశోత్సవము, కలశస్థాపనలాంటికార్యక్రమాలు నిర్వహించారు.4 వ తేదీ గురువారం ఉదయంప్రభాత సేవ, పంచామృతాభిషేకము, కుంకుమార్చన, మధ్యాహ్నం నివేదన, నీరాజనం, సాయంత్రం సూక్త పారాయణము, అభిషేకము,రాత్రి హంస వాహనోత్సవం,శ్రీ సీతారామ భజన మండలి చౌదరివారి పల్లె ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. 5 న శుక్రవారంమార్గశిర బహుళ నవమి శ్రీ ఈశ్వరి మహాదేవి సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్ర సుదినము, ఉదయం నుండి సుప్రభాతం, కలశతీర్థం మధ్యాహ్నం ద్వారపూజ, నైవేద్యము, నీరాజనం, తీర్థ ప్రసాద వినియోగము, భక్తులకు అన్నదాన కార్యక్రమంసాయంత్రం భజన కార్యక్రమంరాత్రి తులాభారం, అనంతరం సహస్ర దీపాలంకరణ, హరికథ, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర నిర్వహించనున్నారు. 6 వ తేదిశనివారం మార్గశిర బహుళ దశమి, పుష్ప రథోత్సవము,కోలాటములు, నిర్వహించడం జరుగుతుంది. 7 న ఆదివారంమార్గశిర బహుళ ఏకాదశి, పూజ్యశ్రీ వీరబ్రహ్మయ్య చార్యుల ఆరాధనోత్సవం, ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, మధ్యాహ్నం ద్వారపూజ, నైవేద్యము,రాత్రి గ్రామోత్సవం తర్వాతచిన్మయామిషన్ ద్వారా గీతా పారాయణం, సోమిరెడ్డి పల్లె సీతారామ భజన మండలి ఆధ్వర్యంలో భజన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మార్గశిర బహుళ ద్వాదశి, 8 వ తేది సోమవారం చివరి రోజు మహాప్రసాద వినియోగముతో శ్రీ ఈశ్వరి మహాదేవి ఆరాధన గురుపూజ మహోత్స వాలు ముగియనున్నట్లు శ్రీ ఈశ్వరీ మహాదేవి మఠం కార్యనిర్వాహణాధికారి జగన్మోహన్రెడ్డి తెలిపారు.7 రోజుల పాటు నిర్వహించనున్న ఆరాధన గురుపూజ మహోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండివచ్చే వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లువారు తెలిపారు.అమ్మవారికి చీర అందిస్తున్నాం ...ఈశ్వరీదేవి ఆరాధన మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి రాష్ట్ర విశ్వబ్రాహ్మణులు, విశ్వకర్మ ఆధ్వర్యంలో చీర, సారె చీరను అందిస్తున్నామని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పావలూరు హనుమంతరావు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 5 న అమ్మవారు సజీవ సమాధి నిష్ట వహించిన రోజున రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన మహిళలు పాల్గొని చీర, సారె ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏపీ విశ్వబ్రాహ్మణ సంఘం న్యాయ సలహాదారు, చైర్మన్ గురుప్రసాద్, సీతారామ ఆచార్య, సుధాకర్, ఎంపీటీసీ మనోహరాచారి, మఠం పెద్దాచార్యులు భద్రయ్యచారి, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కోడూరు పంచాయతీలోఅభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన..

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు జనవరి 4(తరణం బ్యూరో )కోడూరు గ్రామపంచాయతీలో తమ ప్రభుత్వ హయాంలో సుమారు రూ. 100 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఖర్చు చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. గురువారం తోటపల్లి గూడూరు మండలం కోడూరు గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. రూ 50 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఒక్క కోడూరు గ్రామపంచాయతీలో తమ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 40 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా 60.78 కోట్ల నగదును ప్రజల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని మాట తప్పకుండా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. అమ్మ ఒడి, చేయూత, వాహన మిత్ర, పింఛన్లు, విద్యా దీవెన, వసతి దీవెన, ఈబీసీ నేస్తం, నేతన్న నేస్తం, రైతు భరోసా, మత్స్యకార భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలతో పేదల జీవన ప్రమాణాలను మెరుగుపడేలా పరిపాలనలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి, అన్ని వర్గాల సంక్షేమానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పిటిసి శేషమ్మ, ఎంపీడీవో ప్రత్యూష, తాసిల్దార్ లావణ్య, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధర్మ, అధర్మ సంఘర్షణలో ధర్మానిదే విజయం



బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 04(తరణం విలేఖరి) :ధర్మ, అధర్మ సంఘర్షణలో ధర్మానిదే విజయవని, అందుకే మహాభారతాన్ని జయ ప్రబంధం అంటారని టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ ప్రవచకులు సి.వి. సుబ్బారెడ్డి ప్రబోధించారు. శ్రీ ఈశ్వరి మహాదేవి ఆరాధన గురుపూజ మహోత్సవాల సందర్భంగా టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ కడప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధార్మిక ప్రసంగములో భాగంగా మహా భారతం అనే అంశంపై ప్రసంగించారు. ధర్మాన్ని అతిక్రమిస్తే పర్యవసానం ఎలా ఉ ంటుందోనని కౌరవుల ద్వారా చూపించింది మహాభారతం. ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ విజయం చోటు చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరీదేవి మఠాధిపతి శ్రీ వీర శివ కుమార స్వామి, చెన్నారెడ్డి, రామిరెడ్డి, పెంచల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంపత్ కుమార్, మస్తాన్ తో పాటు పలువురు భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షలోని ఒప్పంద పొరుగు సేవల ఉద్యోగాలు సమస్యలు ధర్నాకు సంపూర్ణ మద్దతు పి డి ఎస్ యు




రాయచోటి జనవరి 04 తరణం ప్రతినిధి సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఒప్పంద మరియు పొరుగు సేవల ఉద్యోగాలును క్రమబద్ధీకరిస్తూ గత 16 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో ఉన్న వారిని తొలగించాలని సమగ్ర శిక్ష (ఎస్ఎస్ఏ) రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్(ఎస్పీడి) శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు.ఈ మేరకు అన్నమయ్య జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మెలో భాగంగా 16వ రోజు మద్దతు ప్రకటించి సంఘీభావంవ్యక్తం చేశారు.లి

# ఉచిత గోశాల ఏర్పాటు చేయడం అభినందనీయం..

## దేవనాథ రెడ్డితో కలసి ప్రారంభించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





రాయచోటి జనవరి04 తరణం ప్రతినిధి గోవు దైవ స్వరూపమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రాయచోటి మున్సిపల్ పరిధిలోని ఎగువ అబ్బవరంలో తిమ్మసాని సోదరులు ఏపీపీ జగన్ మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ప్రజా గోశాలను జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి తో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆవులను కాపాడాలని , నిత్యం వాటిని పూజించాలని, వాటి నుంచి లభించే పాలు, పాల పదార్థాలు పోషకాల సమాహారమని, గోమూత్రం కూడా అత్యంత పవిత్రమైనదన్నారు.ఎగువ అబ్బవరం ప్రాంతం మరియు చుట్టుపక్కల పల్లెల్లో ఇళ్ల వద్ద గోవుల పెంపకానికి సౌకర్యాలు లేని పాడి రైతుల కోసం సౌకర్యాలతో కూడిన షెడ్డు కట్టించడం, పశుగ్రాసాన్ని సరఫరా చేయడం తదితర సేవలును చేపట్టిన తిమ్మసాని సోదరుల సేవాభావం అభినందనీయం, ఆదర్శనీయ మన్నారు. పశుసంవర్ధక శాఖ డిడి గుణశేఖర్ పిళ్ళై,ఏడి శివారెడ్డి, కౌన్సిలర్ చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, పాదలపల్లె గోపాల్ రెడ్డి, నాగన్న, సహదేవ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఇష్టకమ్యార్థ కాలభైరవని దర్శించుకున్న కాశిభట్ల సాయినాథ్ శర్మ




కడప, కార్పొరేషన్ జనవరి 4 (తరణం విలేఖరి)కడప ముక్ సాహెబ్ కొట్టాలు లొ వెలసిన శ్రీ ఇష్టకామ్యార్థ కాలభైరవ స్వామి జయంతతి ఉత్సవాల సందర్భంగా గురువారం స్వామి వారిని పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సాయినాధ శర్మ దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆయన ఆలయ సంప్రదాయాలతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా కాశీపట్ల సత్య సాయి నాధ శర్మ మాట్లాడుతూ, శ్రీ కామ్యార్థ కాలభైరవ స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, స్వామివారి జయంతిని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఎంతో పుణ్య కార్యక్రమమని ఆయన తెలియజేశారు, అనంతరం శ్రీ కామ్యార్థ కాలభైరవ స్వామి విశేషాలను గురించి ఆలయ అర్చకులు కాశీపట్ల సాయినాధ శర్మ కు వివరించడం జరిగింది, అంతేకాకుండా ఆలయ ఆవరణలో ఉన్న అమ్మవారి విగ్రహాల గురించి ఆయనకు వివరించడం జరిగింది.

# ఆడశిశువును కాపాడుదాం-సృష్టిని రక్షిద్దాం

## .డి.ఎమ్. హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య







రాయచోటి జనవరి 04 తరణం ప్రతినిధి .ఆడశిశువును కాపాడుదాం-సృష్టిని రక్షిద్దాం అని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య అన్నారు.శ్రీయుత గౌరవ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కాలేజ్ నందు జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు, స్కాన్ సెంటర్ ల వైద్యులు మరియు వివిధ శాఖల అనుబంధ జిల్లా అధికారులకు ఒకరోజు గర్భస్థ పిండ లింగనిర్ధారణ చట్టం పై కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈసందర్భంగా డి.ఎం.హెచ్.ఓ.మాట్లాడుతూ అల్ట్రాసౌండ్ స్కానింగ్ ను గర్భవతిగా ఉన్నపుడు ఆమెకు ఏవైనా గర్భస్థ పిండ సమస్యలు ఉన్నాయోమో తెలుసు కోవడానికి మాత్రమే ఉపయోగించ వలెనని,లింగనిర్ధారణ కు ,భ్రూణ హత్యలకు వాడరాదని తెలిపారు.పి.సి.పి.ఎన్. డి.టి.చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తెలిపారు.ఐ. ఎం.ఏ. అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్కాన్ కేంద్రాన్ని నిర్వహించే వారందరూ తప్పనిసరి గా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ,అనైతిక ము గా కేంద్రాలు నిర్వహించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.. పి.సి.పి.ఎన్. డి.టి.జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ స్కాన్ సెంటర్ నిర్వాహకులు సమయానుగుణంగా రెనువల్ చేసుకోవాలని,స్కాన్ చెందిన లబ్ధిదారుల వివరాలు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ,కేంద్రాలలో సి.సి.కెమెరాలు అమర్చుకోవాలి అన్నారు.పి.సి.పి.ఎన్. డి.టి.జిల్లా ప్రోగ్రామ్ అధికారి దేవ శిరోమని మాట్లాడుతూ భేటి బచావో భేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఆడ శిశువును రక్షించుదాం-మానవ జాతి మనుగడను కాపాడుదామని అన్నారు. “లింగనిర్ధారణ చట్టరీత్యా నేరం, భ్రూణ హత్యలు నేరం:బి అనే నానుడి అవగాహన కల్పించారు. స్కానింగ్ సెంటర్ల నందు లింగనిర్ధారణ చేస్తే పదివేల రూపాయల వరకు జరిమానా మరియు మూడు సంవత్సరముల శిక్ష పడే అవకాశముంది. కావున లింగనిర్ధారణ చెప్పడం నేరం. లింగ నిర్ధారణ కోసం వెళ్లిన గర్భిణీ స్త్రీకి, తీసుకు వెళ్లిన వారికి ,లింగ నిర్ధారణ చేసిన డాక్టర్ కి ముగ్గురికి కూడా జరిమానా పడుతుంది. అనవసర అబార్షన్లు చేయడం తప్పు. ప్రస్తుతం జిల్లాలో 913/1000 ఆడవారు మాత్రమే వు న్నా రు. కావున ఈ విషయం పై అవగాహన తప్పనిసరి. . ఈ కార్యక్రమంలో ,రాయచోటి ఏరియా ఆస్పత్రి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ కోటేశ్వరి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్,డ్రగ్ ఇన్స్పెక్టర్ జయరాం,స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్.హెచ్.జి.బి.ఎం.ఎస్.ప్రతినిధి రత్నం,ఫోర్డ్ ఫౌండేషన్ ప్రతినిధి లలిత,ప్రజా చైతన్య సంస్థ ప్రతినిధి చెన్నారెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్స్ బలరామరాజు,మహమ్మద్ రఫీ,ఉష,సుగుణ,సి.హెచ్.ఓ.రామకృష్ణ యాదవ్,ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్రా కులస్తుల ఆత్మీయ సమావేశం జయప్రదం చేయండి



సిద్ధవటం జనవరి 4 (తరణం విలేఖరి) మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ లోని భాకరాపేట,మిట్టపల్లె, ఒంటిమిట్ట మండలం పట్రపల్లె గ్రామాల్లోని పట్రా కులస్తులును ఈనెల 7వతేదిన ఖాజీపేటలోని టీటీడీ కళ్యాణ మండపంలో జరిగే పట్రా కులస్తుల ఆత్మీయ సమావేశంకు తరలిరావాలని ఆహ్వాన పత్రికలను ఒంటిమిట్ట దేవస్థానం మాజీ చైర్మన్ బొద్దే సుబ్బనాయుడు,పట్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాస్ నాయుడు,రాష్ట్ర కొశాధికారి సారె రామనాయుడు, పట్ర కుల గ్రామ పెద్దలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట దేవస్థానం మాజీ చైర్మన్ బొద్దే సుబ్బానాయుడు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాసులు నాయుడు,రాష్ట్ర కోశాధికారి సారే రామానాయుడు,కూనపూరి శివరాం,నరసింహమరియు స్థానిక పట్రా కులస్తులు పాల్గొన్నారు.

# రాయచోటిలో 6వ తేదీన ప్రారంభం కానున్న వందపడకల ఆసుపత్రి

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బేపారి మహమ్మద్ ఖాన్.





రాయచోటి జనవరి04 తరణం ప్రతినిధి ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి గారి అధ్యక్షతన కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ వంద పడకల ఆసుపత్రి రాయచోటి ప్రజలకు అందుబాటులోకి రావడం చారిత్రాత్మకంగా నిలుస్తుందన్నారు అన్నమయ్య జిల్లా వైకాపా విభాగం మైనార్టీ అధ్యక్షులు ,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బేపారి మహమ్మద్ ఖాన్.జనవరి 6 న ప్రారంభం కానున్న ఆసుపత్రి ఏర్పాట్లను వారు గురువారం పరిశీలించారు .అనంతరం ఆసుపత్రి సూపరిటెండెంట్ డేవిడ్ సుకుమార్ ,సీనియర్ వైద్యులు మహేశ్వర రాజు ,లక్ష్మి ప్రసాద్,భాస్కర్ రెడ్డి,ఇంజనీరింగ్ శాఖ డి ఈ ఈ రాజగోపాల్ రెడ్డి,గుత్తేదారుడు కార్తిక్ లతో కలిసి ఆసుపత్రి ప్రారంబోత్సవం తదితర అంశాలను వారితో చర్చించారు.ఆసుపత్రి ప్రారంబానికి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ,ఎంపి మిథున్ రెడ్డి తో పాటు శాసన మండలి డిప్యూటి చైర్మన్ జకియా ఖానం లు హాజరుకానున్నట్లు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గైనకాలిస్ట్ కోటేశ్వరమ్మ,ఆర్తో డాక్టర్ రాజ అహమ్మద్,మత్తు డాక్టర్లు అనిల్ కుమార్ రాజు,వెంకట శివ,రెడియాల్జిస్ట్ వైద్యురాలు అర్చన,డెంటల్ వైద్యులు ఖదీర్,హోమియో పతి వైద్యురాలు సౌభాగ్య లక్ష్మి,ఫార్మాసిస్ట్ సూపర్ వైజర్ ఉమాదేవి,హెడ్ నర్స్ లు ప్రమీలమ్మ,విజయ లక్ష్మి,పద్మావతి ,తదితరులు పాల్గొన్నారు .

# నేడు రెవెన్యూ సమస్యలపై స్పందన కార్యక్రమం

బ్రహ్మంగారి మఠం, జనవరి 04(తరణం విలేఖరి) : మండలంలోని వేమారెడ్డి అన్నసత్రంలో శుక్రవారం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమం ఉ ఒటుందని డిప్యూటీ తహసిల్దార్ జాన్సన్ తెలిపారు. బద్వేల్ ఆర్డిఓ ఆకుల వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉండడం వల్ల ఈ స్పందన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. దీనిద్వారా సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తారన్నారు. అక్కడ పరిష్కారం కానీ సమస్యలను వారం, పది రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. మండలంలోని ప్రజలు తమ రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు.

# అనుమానాస్పద వ్యక్తుల దగ్గర జాగ్రత్తగా ఉండాలి

## యస్ . ఐ.రోషన్




కడప జనవరి 4 (క్రైమ్ రిపోర్టర్) సింహాద్రిపురం మండలం, జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లింగాదారి అరుణ, భర్త సైమన్ ఇంటిలో బంగారు దొంగతనం జరిగినదని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, కేసు తదుపరి చర్య నిమిత్తం సింహాద్రిపురం మండలం, సుంకేసుల బస్సు స్టాప్ వద్ద అనుమానాస్పదంగా వున్న ఒక వ్యక్తిని పట్టుకొనగా అతని వద్ద ఒక బంగారు చైను, ఒక జత కమ్మలు, ఒక ఉంగరం కలిపి మొత్తం సుమారు 26.5 గ్రాముల బంగారు(విలువ 1,50,000/-) వుండినది. ముద్దాయి బంగారుని జంగమరెడ్డిపల్లె గ్రామంలోని తన బందువుల ఇంటిలో దొంగలించినట్లు తెలపడంతో అతనిని మరియు సదరు బంగారాన్ని స్వాదీనంలోకి తీసుకోనడమైనది. కావున సింహాద్రిపురం మండలంలోని ప్రజలకి తెలిజేయడం ఏమనగా దొంగలించిన వ్యక్తి ముందు రోజు బందువుల ఇంటికి వెళ్లి మీరు కొత్తగా బంగారు తెచ్చినారు కదా చూపించండి అని అడుగగా వారు బంగారు ఎక్కడ వుందో చూపించినారు కావున సింహాద్రిపురం మండలం ప్రజలు మీ యొక్క విలివైన ఆభరణాలు, సొత్తు లను జాగ్రత్తగా దాచుకొని, అప్రమత్తంగా వుండాలని ఎస్సై రోషన్ ఒక ప్రకటనలో తెలిపారు

05.01_Thur-Tharanam 1-8.qxd 1/4/2024 7:20 PM Page 8



# పింఛన్ల పెంపు చారిత్రాత్మకం

### దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ 3వేలు పెన్షన్. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..

నెల్లూరు జనవరి4(తరణం బ్యూరో )పింఛన్ల పెంపు చారిత్రాత్మకమని, దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దఎత్తున పింఛన్లను వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుస్తూ, ఇచ్చిన మాట ప్రకారం రూ. 3 వేలు పింఛన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తోటపల్లి గూడూరు ఎంపీడీవో కార్యాలయంలో తోటపల్లి గూడూరు మండలానికి సంబంధించి నిర్వహించిన వైయస్సార్ పెన్షన్ కానుక రూ. 3 వేలు పెంపు, నూతన పింఛన్ల మంజూరు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి విడతల వారీగా రూ 3వేలు పింఛన్ మొత్తాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని, భారత దేశంలో పింఛన్ల పంపిణీలో ఏ రాష్ట్రాలు కూడా మన దరిదాపుల్లో లేవని చెప్పారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఎవరి ప్రమేయం లేకుండా, సచివాలయాల ద్వారా పారదర్శకంగా ఏడాదికి రెండుసార్లు నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. వివిధ రకాల పింఛన్లకు రూ 3 వేల నుంచి రూ పదివేల వరకు అందిస్తూ, ప్రతినెలా రాష్ట్ర వ్యాప్తంగా 66,08,225 మంది లబ్ధిదారులకు రూ 1959.38 కోట్లు పింఛన్లకు కేటాయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. జిల్లాలో 3,19,952 మంది లబ్ధిదారులకు రూ. 95.54 కోట్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఒక సర్వేపల్లి నియోజకవర్గంలోనే 40,732 మంది లబ్ధిదారులకు 12.25 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. తోటపల్లి గూడూరు మండలంలో 7712 మంది లబ్ధిదారులకు రూ. 2.12 కోట్ల రూపాయలను ప్రతినెలా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వంలో చెల్లించిన పింఛన్ల



మొత్తానికంటే మూడు రెట్లు అదనంగా అందిస్తున్నామని చెప్పారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి పింఛన్ల పంపిణీ ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా, ఆత్మగౌరవం కల్పిస్తున్నట్లు మంత్రి చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రజారంజక పాలన అందిస్తున్నారని, ప్రజలందరూ కూడా తమ ఆశీస్సులు అందించాలని మంత్రి కోరారు. అనంతరం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, చర్మకారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, కిడ్నీ బాధితులకు నూతనంగా మంజూరైన పింఛన్లను, రూ. 3 వేలు పెరిగిన పింఛన్లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పిటిసి శేషమ్మ, డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డి, ఎంపీడీవో ప్రత్యూష,తహసీల్దార్ లావణ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసిన మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు



సిద్ధవటం జనవరి 4 (తరణం విలేఖరి ) : మంగళగిరిలోని పంచాయతీరాజ్ మీటింగ్ సమావేశంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును బుధవారం ఉమ్మడి కడప జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, రాబోయే శాసనసభ ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయం కోసం కృషి చేయాలని చంద్రబాబు నాయుడు చెప్పారన్నారు.

# కృష్ణ కళాశాలతో ఎస్ ఇండియా రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ యం ఓ యు





(విశాఖపట్నం.జనవరి04, తరణం ప్రతినిధి)డా వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ఎస్ ఇండియా రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్, మధురవాడ,విశాఖపట్నంలు ఈ రోజు న మెమొరాండం అఫ్ అండర్ స్టాండింగ్ (ఎమ్ ఓ యూ) పై సంతకం చేయడం జరిగింది,ఈ అవగాహనా ఒప్పందంలో భాగంగా పర్యావరణం,జీవ వైవిధ్యం, జీవసాంకేతిక శాస్త్ర అనువర్తనాలు, ఆర్గానిక్ ఫార్మింగ్ తదితర అంశాలపై సంయుక్తంగా పరిశోధనలు చెయ్యడానికి మరియు స్టూడెంట్ అవుట్ రీచ్ ప్రోగ్రామ్స్,ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, సెమినార్లు,వర్క్ షాప్ లు నిర్వహించడానికి మార్గం సుగమమయ్యింది అని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ. విజయ బాబు తెలియజేశారు. ఈ ఎమ్ ఓ యూ విశ్రాంత ఐ.ఏ.ఎస్.ఆఫీసర్ డి.చక్రపాణి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో హర డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ ప్రొఫెసర్ హర శ్రీరాములు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పి. జయ అధ్యాపకులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారిచే సేవా ఆరోగ్య మిత్ర పురస్కారము.





G. MALLIKARJUNA
MADANAPALLI
ANNAMAYYA

రాయచోటి జనవరి 04 తరణం ప్రతినిధి అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారి నుండి జిల్లా సచివాలయంలో ఆగస్ట్ మాసమునకు గాను ఉత్తమ సేవా ఆరోగ్య మిత్ర ప్రసంసాపత్రం మరియు రూ 5000/- చెక్కు ను ఆరోగ్య మిత్ర జి.మల్లికార్జున (మదనపల్లె మునిసిపాలిటీ) అందచేశారు.ఈకార్యక్రమంలో గౌరవ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య, ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ ,హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,రాయచోటి ఇంచార్జి టీమ్ లీడర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లో రూ.1000 కోట్ల భూకుంభకోణం

### శాశ్వత భూహక్కు చట్టం పేరుతో భారీగా అక్రమాలు

నెల్లూరు జనవరి 4(తరణం బ్యూరో )2145 ఎకరాల భూములను బినామీ పేర్లతో కొట్టేసే ప్రయత్నాలుజిల్లా అధికారులు ఆ భూముల లబ్ధిదారుల వివరాలను బయటపెట్టి చిత్తశుద్ధి నిరూపించుకోవాలిమాజీ మంత్రి సోమిరెడ్డి పేర్కొన్నారు.10 రోజుల్లో వివరాలు బయటపెట్టకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం ఉద్యమాల పురిటిగడ్డ సింహపురిని వైసీపీ పాలనలో అవినీతికి అడ్డాగా మార్చడం బాధాకరం అన్నారు.నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు.జిల్లాలో భారీ భూకుంభకోణంశాశ్వత భూహక్కు చట్టం ప్రకారం 20 ఏళ్లుగా అనుభవంలో భూములపై ఆ పేదలకే హక్కులు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఈ చట్టాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తన చుట్టంగా మార్చుకుని రూ.1000 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు.సర్వేపల్లి నియోజకవర్గంలో 6610 మందికి 5445 ఎకరాలు భూములకు పట్టాలు మంజూరు చేసినట్లు కాకాణి ప్రకటించారు. ఈ వివరాలను మేం సమాచార హక్కు చట్టం ద్వారా కోరగా 3300 ఎకరాలను మాత్రమే పంపిణీ చేసినట్లు జాయింట్ కలెక్టర్ అధికారికంగా సమాచారమిచ్చారు. అసైన్మెంటు కమిటీ చట్టం ప్రకారం ఎమ్మెల్యేలందరూ ఆమోదించాల్సివుండగా కేవలం జిల్లా మంత్రి, ఇన్ చార్జి మంత్రి, జేసీ, ఆర్డీఓ మాత్రమే సంతకాలు చేసివున్నారు. కుంభకోణాల రారాజు కాకాణి చెప్పిన ప్రకారం 5445 ఎకరాల్లో 3300 ఎకరాల పంపిణీ జరిగితే మిగిలిన 2145 ఎకరాల సంగతేంటి. ఇక్కడే భారీ కుంభకోణం జరిగింది.దశాబ్దాలుగా భూఅనుభవంలో ఉన్న పేదలకు బలవంతంగా నామమాత్రపు డబ్బులు ఇచ్చి దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుంటున్నాడు,వందల ఎకరాల భూములకు సంబంధించి రికార్డుల్లో కాకాణి తన బినామీల పేర్లు ఎక్కిస్తున్నాడు పేదల భూములను కబ్జా చేయడం, బలవంతంగా లాక్కోవడం కాకాణి గోవర్ధన్ రెడ్డికి కొత్తకాదు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నెల్లూరు నగర పరిధిలోని వావిలేటిపాడులో రూ.30 కోట్ల విలువైన 4.70 ఎకరాల దళితుల భూములను చెరపట్టాడు ఏడుగురు దళితులకు సంబంధించిన ఆ భూములను విడిపించి తిరిగి వారికి ఇప్పించాం. అయినా కాకాణికి సిగ్గురాలేదు ందులో మళ్లీ 90 సెంట్ల భూమిని తాము శ్మశానానికి ఇచ్చామని చెబుతూ ఆ భూమిని దళితుల నుంచి లాక్కునే ప్రయత్నం చేస్తున్నాడు సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి 3300 ఎకరాలు పోను మిగిలిన 2145 ఎకరాల లబ్ధిదారుల వివరాలను బయటపెట్టాలని నేను జిల్లా అధికారులను డిమాండ్ చేస్తున్నాను. కాకాణి గోవర్ధన్ రెడ్డి మంత్రి అయినా, ఆయన మూతిమీద ఉన్నవి మీసాలైనా లబ్ధిదారుల జాబితా బయటపెట్టాలి మొన్న ఆ మీసాలు లేకనే వరదాపురంలో క్వార్జ్ పై నేను చేపట్టిన సత్యాగ్రహం పైకి హిజ్రాలను పంపాడు. ఆ రోజే ఆయన సంగతి బయటపడిపోయింది.అసలు గ్రామసభలు పెట్టకుండా లబ్ధిదారులను ఎలా ఎంపిక చేశారు. ఆ 2145 ఎకరాలకు సంబంధించిన లబ్ధిదారులు ఎవరు వెంకటాచలం మండలం రామదాసుకండ్రిగలో అటు పోర్టు రోడ్డు, ఇటు హైవేకి మధ్య ఉన్న విలువైన భూములపైనా కాకాణి కన్నేశాడు, 1972లో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన 102 ఎకరాల భూముల విషయంలో లిటిగేషన్ లేపాడు శాశ్వత భూహక్కుచట్టం ప్రకారం ఆ 102 ఎకరాల భూములను అనుభవిస్తున్న పేదలకు హక్కులు కల్పించలేదు ఇటీవల సస్పెండ్ అయిన



తహసీల్దార్ ఐఎస్ ప్రసాద్ చేత అనాధీన భూమిగా రికార్డుల్లో నమోదు చేయించాడు ఇప్పుడు అధికారులతో వారిని బెదిరించి బలవంతంగా సంతకాలు చేయించుకున్నాడు ఎకరా రూ.కోటి విలువ చేసే ఆ 102 ఎకరాల భూములను తన అల్లుడికి సంబంధించి కంపెనీ పేరుతో హస్తగతం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. మంత్రి కాకాణి చెప్పిందల్లా అడ్డంగా చేస్తూ ప్రజలకు ద్రోహం చేయడం కొందరు అధికారులకు తగదు 2018లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 70 వేల ఎకరాల సీజేఎఫ్ఎస్ భూములను చిన్నవివాదం కూడా లేకుండా డీకేటీ పట్టాలుగా మార్చాంశాశ్వత భూహక్కు చట్టాన్ని ఇప్పుడు శాశ్వత భూదోపిడీ చట్టంగా మార్చి కాకాణి పేదల భూములను దోచుకుంటున్నాడు ఉద్యమాల పురిటిగడ్డగా గుర్తింపు పొందిన సింహపురిని అవినీతికి అడ్డాగా, దోపిడీ దారుల గడ్డగా మార్చేయడం బాధాకరం గ్రావెల్, ఇసుక, మట్టి, క్వార్జ్, చివరకు ఈ రోజు భూముల కుంభకోణం అన్నింటిలోనూ కాకాణి పాత్రే ఇప్పటికైనా అధికారులు స్పందించి జిల్లా మంత్రిగా కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రకటించిన మేరకు 5445 ఎకరాల మొత్తం వివరాలను బయటపెట్టాలి.లేదంటే కాకాణి గోవర్ధన్ రెడ్డికి సుప్రీం కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకుని తప్పించుకోవడం అలవాటు. చివరకు అధికారులే బాధ్యులవుతారని గుర్తుంచుకోండిఇప్పటికే పొదలకూరు తహసీల్దార్ స్వాతిముత్యం సస్పెన్షన్ లో ఉన్నారు. ఇటీవలే ఐఎస్ ప్రసాద్ పైనా సస్పెండ్ వేటు పడింది. ఐదుగురు జైళ్లకు వెళ్లారు.సర్వేపల్లి నియోజకవర్గంలో ఇన్ని కుంభకోణాలు జరుగుతుంటే కలెక్టర్ ఏం చేస్తున్నాడు. ఆయన ఐఏఎస్ అధికారి అనుకుంటున్నారా. లేక మంత్రి కింద కూలీ అని అనుకుంటున్నారామీసాలు మెలేసి ధైర్యంగా చట్టాన్ని అమలు చేయాల్సిందిపోయి కాకాణి చెప్పిందల్లా అడ్డంగా చేసేస్తుండటం బాధాకరంఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వేపల్లికి సంబంధించి మొత్తం వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. 10 రోజుల్లో మొత్తం వివరాలు బయట పెట్టకపోతే కలెక్టరేట్ ముట్టడికి వెనుకాడబోము మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

# కుటుంబ విలువలు తెలిసినవాడు శ్రీరాముడు





(అనకాపల్లి.జనవరి04, తరణం ప్రతినిధి)ఈ భూమిపై మానవునిగా ఉమ్మడి కుటుంబం లో జన్మించి కష్ట సుఖాలు ను అనుభవించాడు శ్రీరాముడు. కాబట్టి కుటంబ కష్టాలు శ్రీరామనికి తెలుసని "సమరసతా సేవా ఫౌండేషన్"యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు.గురువారం ఉప్పవరం ధనుర్మాస మేలుకొపులు లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసినవాడు కాబట్టే మన పూర్వీకులు ప్రతీ గ్రామంలో నూ రామాలయ నిర్మాణం చేసారు అని , అయోధ్య శ్రీ రాముని స్పర్శిత అక్షింతలును,ఫోటోను,కర పత్రం ను పవిత్రంగా,భక్తి శ్రద్ధలతో ప్రతీ ఇంటికి అందే ఏర్పాటు చేసుకోవాలన్నారు,22 వ తేదీన అసలైన దీపావళి గా జరుపుకోవాలని చూపారు.మేలుకొలుపులు తో అయోధ్య రాముని అక్షింతలు కలశాన్ని ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ ధార్మిక సమితి సభ్యులు,చిన్ని రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.